Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 135 పేజీలు 8 వెల : 5 శనివారం 15 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్




# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్

- పెట్టుబడిదారుల లక్ష్యంగా ఎదుగుతోన్న రాష్ట్రం
- పెట్టుబడులకు అనుకూలంగా 25 పాలసీలు అమలు
- 2047లోగా నంబర్ వన్ ఎనానమీ దిశగా భారత్
- 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులకు ప్లాన్
- స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు కీలక ప్రసంగం

**విశాఖపట్టణం:** దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోందని అన్నారు. ఏపీలో పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి భూమి కొరత లేదని... వారికి వేగంగా భూములు కేటాయిస్తున్నామని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పెట్టుబడులకు అనుకూలమైన 25 పాలసీలు రాష్ట్రంలో అమల్లో ఉన్నాయని వివరించారు. శుక్రవారం విశాఖపట్నంలోని సీఐఐ పెట్టుబడుల సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. పెట్టుబడులకు అవసరమైన సంస్కరణలు కూడా తెచ్చామని స్పష్టం చేశారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ఏపీలో ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సావరిన్ గ్యారంటీని కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కేవలం 17 నెలల్లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీకి

మిగతా 2లో

## మా విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వండి

### జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ యువత కోసం పర్యావరణ, ఆరోగ్య సంరక్షణ, సస్టెయినబుల్ టూరిజం రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ జిలాయ్ సాకి, జేమ్స్ కుక్ యూనివర్సిటీ ప్రతినిధులతో నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్రస్తుతం జేమ్స్ కుక్ యూనివర్సిటీ సింగపూర్ క్యాంపస్ ఆగ్నేసియా భారతీయ విద్యార్థులకు సేవలందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో 1057 కి.మీ.ల సువిశాల సముద్రతీరం ఉంది. ఫిషింగ్, ఆక్వాకల్చర్, తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ నిర్వహణపై మారిటైమ్, తీర ప్రాంత పరిశోధనలకు ఏపీ వర్సిటీలతో కలసి పనిచేయండి. గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో ట్రోపికల్ వ్యాధులు, ఆరోగ్య సంరక్షణ, పాండమిక్ ప్రిపేర్డ్ నెస్‌పై ఏపీ వర్సిటీలతో కలసి ఉమ్మడి పరిశోధనలు చేపట్టండి. ఆంధప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా టెక్నాలజీ, పాలసీ రిసెర్చికి సహకారం అందించండి. వ్యవసాయ, పట్టణ నీటి అవసరాలకు జలవనరుల నిర్వహణలో నైపుణ్యం కోసం ఏపీతో కలిసి ట్రోఫికల్ వాటర్ రిసెర్చ్ గ్రూప్ ఏర్పాటు చేయాలి' అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇకపోతే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఏపీ పెవిలియన్‌ను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. పెవిలియన్ మొత్తం కలియ తిరిగి అందులో ఏర్పాటు చేసిన వివిధ సాఫ్ట్ వేర్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్స్‌ను పరిశీలించారు. నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ వెంట కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు ఉన్నారు.



2లో

# బీహార్‌లో ఎన్‌డిఎ సునామీ

- 202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ కూటమి
- ఘోరంగా పరాజయం పాలైన మహాఘుట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

## పిఠాపురంలో రూ.20 కోట్లతో

### 19 ఆలయాల అభివృద్ధి: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి: దేవాదాయశాఖ సీజీఎఫ్ నిధులు రూ.20 కోట్లతో పిఠాపురం నియోజకవర్గంలో 19 ఆలయాలను అభివృద్ధి చేయనున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని శక్తిపీఠం శ్రీపురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయాలు, శ్రీపాద శ్రీవల్లభ పీఠం కొలువై ఉన్నాయి. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికను వేగంగా ముందుకు తీసుకువెళ్లాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. శుక్రవారం పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ప్రఖ్యాత ఆలయాలతోపాటు నియోజకవర్గంలో జీర్ణావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామని, వాటికి పునరుజ్జీవం కల్పించే పనులకు అవసరమైన నిధులు దేవాదాయ శాఖ సమకూరుస్తుందని పవన్ తెలిపారు. దేవాదాయ శాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని తెలిపారు. ప్రధాన ఆలయాలైన శ్రీపురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, శ్రీపాద శ్రీవల్లభస్వామి ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్లు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయ శాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందని, మ్యాచింగ్ గ్రాంట్‌తో నిధులు మంజూరు చేస్తారన్నారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది.

- గత రెండేళ్ల మా పాలనను గమనించి ఓటేశారు
- ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది
- హైదరాబాద్ అభివృద్ధిలో ఇక మరింత దూకుడు
- విపక్షాలు విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలి
- రాష్ట్ర సమస్యల పరిష్కారంలో కిషన్ రెడ్డి సహకరించాలి
- సచివాలయానికి రావాలని స్వయంగా ఆహ్వానిస్తున్నా
- కెటిఆర్,హరీష్ రావులు బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి
- గెలుపొందిన నవీన్ యాదవ్‌కు సన్మానం
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి

2లో..



2లో..

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం'

- ఓటమితో కుంగిపోయే పరిస్థితి లేదు
- ప్రతిపక్షపార్టీగా కొట్‌ఆడుతూనే ఉంటాం
- జూబ్లీహిల్స్ ఓటమిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

# బీహార్‌లో ఎన్‌డిఎ సునామీ



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగఠ్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఎ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. ÷ఖహార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ

ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు బీహార్..రేపు బెంగాల్

**హైదరాబాద్:** నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన

ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

# రాష్ట్రంలో పలు అభివృద్ది పథకాలు

## సిఎస్‌తో ఎడిబి ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్: ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ముసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం




హైదరాబాద్: రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోయేదిఇ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల

ఆధిక్యంతో గెలుపొందారు. ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం బిఆర్ఎస్ మాత్రమేనని ప్రజలు

స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు తెలిపారు. 2014 నుంచి 23 మధ్య మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం అని వివరించారు.

జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో అని కేటీఆర్ అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ ఓటమి

## కర్మ హిట్స్ బ్యాక్ అంటూ కవిత ట్వీట్



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత (ఐజీలతిబిరజీ) ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. ' కర్మ హిట్స్ బ్యాక్' అంటూ ఆమె ట్వీట్ చేశారు.

ఇవాళ వెలువడిన జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

# జూబ్లీహిల్స్‌లో ప్రజలు విలక్షణమైన తీర్పు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి సన్మానించి.. అభినందనలు తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉంటే ప్రజాసమస్యలు పరిష్కరించడం, ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపై పోరాడడం కాంగ్రెస్ విధానమని అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందని అన్నారు. అందుకు జూబ్లీహిల్స్‌లో విజయం నిదర్శనమని, విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం అని అన్నారు. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారని మరోమారు ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి. ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలన్నారు. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయని హెచ్చరించారు. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే

బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది. అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దని కెటిఆర్‌కు సూచించారు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పానని ఫలితం అలాగే వచ్చిందన్నారు. అయితే కొందరు మీడియా వారు అత్యుత్సాహంతో బిఆర్ఎస్ గెలవ బోతోందని ప్రచారం చేశారని, అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలని, అసదుద్దీన్ ఒవైసీ బ్రదర్స్‌కు కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదని, దానిపై తరవాత స్పందిస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం అని సీఎం రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కి, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీకి వచ్చాయన్నారు. దీని ద్వారా గత రెండేళ్ల తమ పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపుతో తమ బాధ్యత పెంచిందన్నారు. ప్రజల మన పనితీరును గమనించి తీర్పు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ల్గ÷ద్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు వచ్చామన్నారు.

# దేశానికి గేట్‌వేలా మారుతున్న ఆంధ్రప్రదేశ్






వచ్చాయని ఉద్ఘాటించారు. ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూడా దక్కుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 0.5 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని నొక్కిచెప్పారు. వచ్చే పదేళ్లలో వన్ ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనే విశ్వాసం తమకుందని పేర్కొన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని నిర్మించేందుకు తమ ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడులు, వాణిజ్య, వ్యాపారం, ఒప్పందాల కోసం మాత్రమే కాదని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్ మేథోపరమైన చర్చలు, ఆవిష్కరణల గురించి కూడా అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'దేశంలోనే సుందరమైన నగరం విశాఖపట్నం. ఈ నగరాన్ని సురక్షిత నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. డైనమిక్, సృజనాత్మకత కలిగిన నాయకుడు. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ ఉంది. పెట్టుబడుదారుల లక్ష్యంగా ఏపీ మారుతోంది. మోదీ పాలనా సంస్కరణలను దేశ ప్రజలు నమ్మారు. మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వమే గెలుస్తుంది. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారు. 2047లోగా మనదేశం నెంబర్‌వన్ ఎకానమీ అవుతుంది. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు చేపట్టాం. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. వనరులు సమర్థంగా వాడుకుంటే ఏపీ అభివృద్ధికి ఆకాశమే హద్దు. మరో రెండేళ్లలో డ్రోన్ ట్యాక్సీలు వస్తాయి. ఏపీ అభివృద్ధిలో పర్యాటక రంగానిది కీలకపాత్ర. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం. మరో మూడేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది మా లక్ష్యం. ఏపీకి పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు రావాలనేదే మా లక్ష్యం. 522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# "కోటి సంతకాల సేకరణ"

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పట్టణంలోని 18, 29, 05వ వార్డుల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు నవంబర్ 14 శుక్రవారం

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఏర్పరిచిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రయత్నాలను నిరసిస్తూ ఈ సంతకాల సేకరణ చేపట్టారు. సేకరించిన సంతకాల పుస్తకాలను ఎమ్మిగనూరు పట్టణ 18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్,29వ వార్డు ఇంచార్జ్ బోయ పామయ్య 29వ వార్డు నాయకులు కురువ నరసింహులు,5వ వార్డు నాయకులు ఇబ్రహీం మోనే నారాయణ, ఆయిల్ శేఖర్,కార్యకర్తలతో కలిసి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారికి అందజేశారు.

## ఘనంగా ప్రాథమిక సహకార సంఘం వారోత్సవాలు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 72వ సహకార సంఘం వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవంబర్ 14 నుండి 20 తేది వరకు అన్ని సహకార సంఘాల యందు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సొసైటీ అధ్యక్షులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు రాంపల్లి శ్రీనివాసులు,బొందిమడుగుల మోహన్ లు రైతుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి సహకార సంఘ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తక్కువ వడ్డీలకే రైతులకు రుణాలు అందజేస్తున్నామని వారు తెలియజేశారు. సన్నకారు రైతులకు, పండ్ల తోట సాగు చేసే రైతులకు తక్కువ వడ్డీలకే రుణాలను అందజేస్తున్నామని వారు తెలియజేశారు. హార్టికల్చర్ మరియు ల్యాండ్ డెవలప్మెంట్ రైతులకు సుమారు నాలుగు కోట్ల వరకు రుణాలను మంజూరు చేసినట్లు వారు తెలియజేశారు. క్రాప్ లోన్ లను సక్రమంగా చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ సకాలంలో అందుతుందని వారు రైతులకు తెలియజేశారు. రైతులందరూ సక్రమంగా వడ్డీలను చెల్లించడం ద్వారా సహకార సంఘాలు మరింత అభివృద్ధి చెందుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,సొసైటీ సీఈవో మనోహర్ నాయుడు,మాజీ సర్పంచ్ మసాలా శీను,మారెళ్ళ వెంకటరాముడు,మాజీ విద్యా కమిటీ చైర్మన్ డి.రాముడు తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మినుము పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 14**

ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టి మరియు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని కర్నూల్ సబ్ డివిజన్ ఏడిఏ సాలు రెడ్డి అన్నారు. శుక్రవారం సి.బెళగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఆత్మ వారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మినుము పంటలో 90 రోజుల కాలవ్యవధి ఉంటుందని, అధిక దిగుబడినిచ్చే రకాలను టీ-9, అంకుర్ విత్తనాలను రైతులు ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని తెలిపారు. మినుము పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకొని విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని సాలు రెడ్డి తెలిపారు. అనంతరం మినుములో ఆకు మాడు తెగులు, ఎల్లో మోజాయిక్ వైరస్ తెగులు గురించి తెలియజేశారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ అన్నపూర్ణాదేవి మాట్లాడుతూ ప్రతి పంట వేసే ముందు అతీతంగా విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని, దీనివలన మొక్కలు ఎండిపోకుండా తట్టుకోగలవని తెలియజేశారు. రబీ సీజన్లో అత్యధికంగా మొక్కజొన్న ఎక్కువ సాగు అవుతుందని తెలిపారు. అలాగే రైతులు అంతర పంటలు, కంచ పంట, ఎర పంటల ద్వారా అధిక లాభాలు సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం మొక్కజొన్న, పత్తి పంటలో వచ్చే తెగుళ్ల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం చక్రవర్తి నాయక్, ఏ ఈ ఓ శిరీష, సాయి సిబ్బంది విహెచ్ఎ హనీఫ్, ఎంపీఈఓ భాస్కర్, ఈశ్వర్ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సిమెంట్ నగర్ గ్రామంలో వైభవంగా కోటి దిపోత్సవం

**- హాజరైన మాజీ మంత్రి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి**

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామ సమీపాన వెలసిన సుంకులమ్మవారి ఆలయంలోకార్తీక శుక్రవారం సందర్భంగా కోటి దీపోత్సవ కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి,నగర పంచాయతీ ఛైర్మెన్ సిహెచ్ చలం రెడ్డిలు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో గ్రామానికి చెందిన బండి వెంకట స్వామి జ్ఞాపకార్థం కుమారులు బండి ఓం శివ, బండి కుమార్,బండి మహేష్,బండి శివ కృష్ణలు రూ. 7 లక్షల తో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. కార్యక్రమంలోమండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,మురళీకృష్ణ,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ మధు మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న,అడపాల తిరుమలేష్,నాయకులు సురేంద్ర నాయుడు, గూని నాగేశ్వరరావు,బుక్కాపురం నాయుడు, సిమెంట్ నగర్ గ్రామ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్షలు

**సిపిఎం, ఏపీ రైతు సంఘం,**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 14 :**




నందికొట్కూర్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకై మరియు అతివృష్టి, అనావృష్టి, కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరాకు నష్ట పరిహారం 50,000 ఇవ్వాలని, ఈనెల 17వ తేదీన స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో రిలే నిరాహార దీక్షలు చేపడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు, సిపిఎం నాయకులు పి ,పక్కిరి సాహెబ్, టి గోపాలకృష్ణ అన్నారు, శుక్రవారం స్థానిక భరత్ కాంప్లెక్స్ లో సిపిఎం, ఏపీ రైతు సంఘం కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశంలో నేటికీ వ్యవసాయ రంగంపై గ్రామీణ ప్రాంతాలలో వందకి 60 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు ,దేశానికి వెన్నుముక్క అని పాలక ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఊపదంప్పుడు ఉపన్యాసం చేయడం తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాకపోవడం మరోపక్క ఎరువుల ధరలు పురుగుల మందులు విత్తనాలు తదితర పెట్టుబడుల ఖర్చు పెరిగి పోవటం ,ప్రభుత్వ బ్యాంకుల్లో తెచ్చిన అప్పులు తీర్చలేక ప్రవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని రొయ్యనగా, పగలనకా, కష్టపడి కుటుంబ సభ్యులతో పనిచేసి పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధర కు కొనుగోలు చేయకపోవడం మూలంగా మధ్య దళారులు కు కళ్ళల్లో తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందని చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ప్రతి గ్రామంలో మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలని, మల్యాల ఎత్తిపోతల పథకాలు ఫేస్ వన్, ఫేస్ టు, ట్రాన్సుర్లను మరమ్మతులు చేసి నందికొట్కూర్, పగిడాల, జూపాడు బంగ్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని, తదితర రైతాంగ సమస్యలపై ఈనెల 17వ తేదీన స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో రిలే నిరాహార దీక్షలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం, ఏపీ రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు, త్యాగరాజు, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# కోటి దీపోత్సవం



**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )**

నవంబర్ 14వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో కార్తీకమాసోత్సవాల సందర్భంగా నాలగవ శుక్రవారమైన ఈ రోజు 14. నవంబరు దేవస్థానం కోటిదీపోత్సవాన్ని నిర్వహిస్తోంది.
ఆలయ ముందుభాగంలో గల గంగాధర మండపం వద్ద సాయంత్రం గం.6.00ల నుంచి ఈ కోటిదీపోత్సవం జరిపించబడుతోంది. ఇందుకోసం ప్రత్యేక వేదిక కూడా సిద్ధం చేయడం జరిగింది. కాగా ఈ దీపోత్సవానికి కావలసిన పూజాద్రవ్యాలనన్నింటినీ దేవస్థానమే సమకూరుస్తుంది. ముందుగా ఈ రోజు సాయంత్రం గం.5.00లకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త డా. దీవిహయగ్రీవాచార్యుల వారిచే కోటిదీపోత్సవ విశేషాలు వివరించబడుతాయి. అనంతరం ప్రఖ్యాత నాట్యకళాకారిణి కుమారి లిక్షితాశ్రీ మరియు వారి బృందంచే సంప్రదాయ నృతం నిర్వహించబడుతుంది. తరువాత కోటిదీపోత్సవ ప్రత్యేక వేదికపై గం.6.30ల నుంచి శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషపూజలు, కోటిదీపోత్సవం జరిపించబడుతుంది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు దశహారతులుగా ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించబడుతాయి దశవిధ హారతుల తరువాత పద్మశ్రీ పురస్కార గ్రహీత %-% మహాకవి %-% బృహత్ ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ డా. మాడుగుల నాగఫణిశర్మవారిచే 'శ్రీశైలక్షేత్రం %-% కోటిదీపోత్సవం' అనే అంశంపై దివ్య ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది. చివరగా మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, ఆశీర్వచనంతో కోటిదీపోత్సవ కార్యక్రమం ముగించబడుతుంది. కాగా వైదిక సంప్రదాయంలో దీపానికి ఎంతో ప్రాధాన్యం కల్పించబడింది. దీపజ్యోతిని యజ్ఞాగ్నికి సంకేతంగా చెబుతారు. ముఖ్యంగా జ్ఞానం, వెలుగు, ఉత్సాహం, ఆనందం, శాంతి మొదలైనవాటికి దీపాన్ని ప్రతీకగా భావిస్తారు. దీపారాధన వలన ఈ దివ్యగుణాలను పొందవచ్చునని కూడా చెప్పబడుతోంది.
పరమేశ్వరునికి దీపజ్యోతిని సమర్పించడం వలన సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

## గ్రంథాలయాలు... ఆధునిక దేవాలయాలు



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 14**

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని సి.బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, సి.బెళగల్ పశువైద్యాధికారిని శృతి కీర్తి అన్నారు. శుక్రవారం సి.బెళగల్ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ చంద్రశేఖర్, సి.బెలగల్ పశువైద్యాధికారిని డాక్టర్ శృతి కీర్తి, జనసేన నాయకుడు దస్తగిరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, గ్రంథాలయ సేవలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రంథాలయ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో గ్రంథాలయ వారోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు.

## ఉమ్మడి జిల్లా ల ఆది శైవ బ్రాహ్మణ వన సమారాధన,ఆత్మీయ సమ్మేళనం

**నంద్యాల జిల్లా**



నంద్యాల జిల్లా S.కొత్తూరు గ్రామం లో ఆది శైవ బ్రాహ్మణ 10 వ కార్తీక వనభోజ సమారాధన ఆహ్వానంకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదిశైవ బ్రాహ్మణులు రావడం జరిగింది . ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిదులుగా యమ మండళ్ల సీత రామ శర్మ,శ్రీ కంఠం నందీశ్వర అయ్యా గారు అర్చక ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీ పత్రి అనిల్ కుమార్, శ్రీకృష్ణ కిషోర్, శ్రీ.వి. జనార్ధన్ శర్మ, కే మహేశ్వర శర్మ, కే సుబ్బరాయ శర్మ, ఏ భాస్కరయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీ ఆరుద్ర స్వామి, ఈ. వెంకటసుబ్బయ్య, పాణ్యం C.I మంజు నాథ రెడ్డి గారు వీరు అతిధులుగా రావడం జరిగింది..ఈ కార్యక్రమం లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆది శైవ బ్రాహ్మణ లకు ఎలాంటి సమస్యలు ఉన్న జిల్లా అధ్యక్ష దృష్టి కి తీసుకొని వస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు..అలగే రాష్ట్ర వ్యాప్తంగా చిన్న దేవాలయాల అర్చకుల వేతనాలు సరైన సమయం కు ఇచ్చేవిధంగా,అలగే దూప దీప నైవేద్య పథకం కొత్త ఆలయాలకు పథకం ఇవ్వాలని,అడ్డంగల్ లో అర్చకుడిని అనుభవ దారు ని గా నమోదు చేసేవిధంగా రైతు భరోసా ఇచ్చేవిధంగా జిల్లా అధ్యక్షులు సుబ్బా సత్యనారాయణ గారు ప్రభుత్వానికి నివేదిక పంపుతాము అని ఈ కార్యక్రమం లో తెలిపారు

## స్కాలర్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 14:**




భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజు నెహ్రూకు పిలల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుకునే రోజు నవంబర్ 14 ఈ సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని స్కాలర్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం బాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కాలర్ స్కూల్ అధ్యక్షులు కాళ్లూరి లక్ష్మి మాట్లాడుతూ మన భారత ప్రధాని పిల్లలు నెహ్రూను చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవరన్నారు. అందరూ అనుభవించే బాల్యం.. భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వుల ఇలాంటి వారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అలాగే మనదేశంలోనూ బాలల దినోత్సవం జరుపుకుంటారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14 న బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం అన్నారు. కాబట్టి ప్రతి పిల్లవాడు తల్లిదండ్రుల దైవం పట్ల భయభక్తులతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ స్కూల్ కరస్పాండెంట్ కాళ్లూరి శివ ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్లోక స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా

**:ముఖ్యఅతిథిగా శ్లోక స్కూల్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 14:**




నందికొట్కూరు శ్లోక స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని శ్లోక స్కూల్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, ఆటలు, ప్రత్యేక ప్రదర్శనలు మరింత ఆకర్షణీయంగా చిన్నారుల ప్రతిభను వెలికితీసేలా స్కూల్ యజమాన్యం చిన్నారులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్లోక స్కూల్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలను అభినందించారు. అలాగే డైరెక్టర్లు కవిత , శ్రీదేవి పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను ప్రశంసించారు..పిల్లల ఆనందమే తమకు ప్రేరణ అని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులతో ఇంకా ఆకర్షణయంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, చైర్మన్ డైరెక్టర్లు తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## అల్లూరు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ :బాలల దినోత్సవం ఘనంగా



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 14:**

నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో జడ్పీ హెచ్ స హైస్కూల్ స్కూల్ నందు నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాముఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి చేతుల మీదుగాహెడమాస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులను . అందజేశారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ హెడమాస్టర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్..



ప్రావిడెంట్ ఫండ్ నుంచి మీరు డబ్బులు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, వెంటనే తీసుకోండి. తాజాగా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో తీసుకొచ్చిన విత్ డ్రా ఫెసిలిటీని ఆపేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

పీఎఫ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. కోవిడ్ మహమ్మారి విజృంభించిన క్రమంలో కోవిడ్ అడ్వాన్సెస్ పేరుతో తమ రిటైర్మెంట్ ఫండ్ నుంచి కొంత తీసుకునేందుకు తెచ్చిన విత్ డ్రా ఫెసిలిటిని నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఈపీఎఫ్ఓ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే, ఎవరైనా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలని భావిస్తే వెంటనే తీసుకోవడం మంచిది. ఈ విషయంపై ఈపీఎఫ్ఓ అధికారిక ప్రకటన వచ్చినట్లయితే ఆ తర్వాత తీసుకోవడం కుదరదు. 2020 ఏడాదిలో కరోనా వైరస్ మన దేశంలో విజృంభించింది. దీంతో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలో పీఎఫ్ ఖాతాదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈపీఎఫ్ తమ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి రెండు సార్లు డబ్బులు తీసుకునేందుకు కోవిడ్ విత్ డ్రా ఫెసిలిటీ తీసుకొచ్చింది. ఈ మేరకు 2020, మార్చిలో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన లో భాగంగా ఈ ఫెసిలిటీ తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ.. ఎంప్లాయిమెంట్ ఇన్ ఎప్లాయింస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ 1952 లో కీలక మార్పులు చేసింది. ప్యారాగ్రాఫ్ 68ఎల్ లోని సబ్ ప్యారా 3 లో సవరణలు చేసి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం.. మూడు నెలల పాటు ప్రాథమిక వేతనాలు, డియర్ నెస్ అలవెన్స్‌ల మేరకు లేదా ఈపీఎఫ్ ఖాతాల సభ్యుని క్రెడిట్ లో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు ఏది తక్కువైతే అది తీసుకునేందుకు అవకాశం కల్పించారు.

అక్టోబర్‌లో 15. 29 లక్షల కొత్త ఖాతాలు.. ఈ ఏడాది అక్టోబర్ నెలలో కొత్తగా 15. 29 లక్షల పీఎఫ్ ఖాతాలు తెరిచినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 18. 22 శాతం అధికమని పేర్కొంది. ఈ మేరకు డిసెంబర్ 20వ తేదీన పేరోల్ డేటా విడుదల చేసింది. అలాగే అక్టోబర్, 2023 లో మొత్తం 7. 72 లక్షల మంది కొత్త సభ్యులు ఈపీఎఫ్ఓకు చెందిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కిందకు వచ్చినట్లు పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఇది 6. 07 శాతం అధికమని పేర్కొంది.

# నోటీసులు పంపిస్తున్న ఐటీ శాఖ..



ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు బిగ్ అలర్ట్. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్‌కు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కి అడ్వైజరీలు పంపిస్తోంది. ఐటీఆర్ ఫైలింగ్‌లో వివరాలు సరిపోలకుండా అన్న వారికి ఈ అడ్వైజరీలు వస్తున్నట్లు ఐటీ శాఖ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. మరి మీకూ వచ్చాయేమో తెలుసుకోండి.

పన్ను చెల్లింపుదారులకు అలర్ట్. ఆదాయపు పన్ను శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ చేసినప్పుడు తెలిపిన వివరాలకు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కు అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల నుంచి వచ్చిన వివరాలు సరిపోలకపోయినట్లయితే వారికి ఈ అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. రిపోర్టింగ్ ఎంటిటీల్లో బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు, స్టాక్ మార్కెట్ ప్లేయర్స్, మ్యూచువల్ ఫండ్లు, ప్రాపర్టీ రిజిస్ట్రార్స్ వంటివి ఉన్నాయి.

'ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసిన తర్వాత వాటిని సెంట్రల్ ప్రాసింగ్ సెంటర్ ప్రాసెసింగ్ చేస్తుంది. అందులో ఏదైనా తప్పులు లేదా వడ్డీ రేట్లు, హౌస్ ప్రాపర్టీ ఆదాయం, టీడీఎస్ క్రెడిట్ క్లెయిమ్‌లో తేడాలు వంటివి గుర్తించినప్పుడు ఆయా ట్యాక్స్ పేయర్స్‌కు ఈ అడ్వైజరీ పంపిస్తున్నాం. ట్యాక్స్ పేయర్స్‌కు పంపిస్తున్నది నోటీసులు మాత్రం కాదు. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల ద్వారా వచ్చిన సమాచారంలో తేడాలు గమనించినప్పుడు అలాంటి వారికి ఈ అడ్వైజరీలు అందిస్తున్నాం.' అని ట్యాక్స్ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్స్‌కు అందిస్తున్న ఈ సమాచారం లక్ష్యం.. ఐటీ డిపార్ట్‌మెంట్ కంప్లయన్స్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో వారి అభిప్రాయాన్ని అందించడానికి వారికి అవకాశం కల్పించడమేనని ఐటీ విభాగం తెలిపింది. అవసరమైతే ఇప్పటికే దాఖలు చేసిన వారి రిటర్నులను సవరించడం లేదా దాఖలు చేయకపోతే రిటర్నును దాఖలు చేయడం వంటి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ట్యాక్స్ పేయర్స్ తమకు అందిన అడ్వైజరీ ప్రకారం స్పందించాలని కోరింది.

అడ్వైజరీ వస్తే ట్యాక్స్ పేయర్స్ ఏం చేయాలి?
పన్ను చెల్లింపుదారులు అడ్వైజరీ అందినట్లయితే వారు సంబంధిత ఐటీ శాఖ పోర్టల్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందించాలి. అవసరమైతే రివైజ్డ్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. ఒక వేళ ఇప్పటివరకు ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయకపోతే ఇప్పుడు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ బిలెటెడ్ రిటర్న్స్ ఫైల్ చేసేందుకు ఈ ఆర్థిక ఏడాదికి 2023-24 కోసం డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

# ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం..



దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజు రోజుకు కొత్త కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులు కరోనా బారిన పడకుండే ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. కొత్త వేరియంట్ జేఎన్1 భయపడుతోంది. ఈ నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు వైరస్ బారినపడకుండా తగు చర్యలు తీసుకుంటోంది. అందుకోసం ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలిపింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా, వృత్తి పరమైన వృద్ధి కోసం ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన పని ప్రదేశాన్ని కల్పించనున్నట్లు పేర్కొంది. 'గత నవంబర్ నెల నుంచి పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకున్న ఉద్యోగులు వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వస్తున్నారు. ప్రస్తుతం కరోనా మళ్లీ పెరుగుతున్న క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆఫీసుల్లో అన్ని రకాల అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే పని వాతావరణాన్ని కల్పిస్తున్నాం.' అని విప్రో ఓ ప్రకటనలో తెలిపింది. మన దేశంలో డిసెంబర్ 23వ తేదీన ఒక్క రోజులోనే కొత్తగా 752 కరోనా కేసులు వచ్చాయి. 2023, మే 21 తర్వాత చూసుకుంటే ఒక్క రోజులే నమోదైన కరోనా కేసుల సంఖ్య ఇదే అత్యధికం. మే 21వ తేదీన ఒక్క రోజులోనే 3,420 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ డేటా సూచిస్తోంది.

మరోవైపు.. కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో మరోసారి ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా వంటివి సైతం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఎలాంటి వివరాలు బయటకు రాలేదు. ఆదివారం వరకం కొత్త వేరియం జేఎన్1 సబ్ వేరియంట్ కేసులు మొత్తం 63 నమోదయ్యాయి. అందులో ఒక్క గోవాలోనే 34 వచ్చాయి. అలాగే మహారాష్ట్రలో 9, కర్నాటకలో 8, కేరళలా 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 కొత్త వేరియంట్ కేసులు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు దెబ్బ మీద దెబ్బ..



భారత్‌లోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. ఇప్పటికే ఆర్థిక మాంద్యం దెబ్బకు ఐటీ కంపెనీలు తీవ్ర అనిశ్చితిలో చిక్కుకుపోగా.. లాభాదాయాలు తగ్గుతున్నాయి. మరోవైపు ఇప్పుడు బిలియన్ డాలర్ల డీల్ రద్దు కావడంతో ఇన్ఫోసిస్ పరిస్థితి మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు.. అన్న చందంగా తయారైంది. ఇన్ఫోసిస్ సంస్థకు దెబ్బ మీద దెబ్బ తగిలినట్లయింది.

ఇప్పటికే ఒక భారీ ప్రాజెక్ట్ రద్దు అయి ఐటీ రంగంలో హాట్ టాపిక్‌గా మారిన ఇన్ఫోసిస్‌కు మరో షాక్ తగిలింది. కృత్రిమ మేధ ప్రాజెక్ట్ రద్దు అయిందన్న వార్తలతో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ సుమారు రూ. 7200 కోట్లు పతనమైంది. డిసెంబర్ 26న స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్లు క్షీణించాయి. దీంతో ఇన్ఫీ మార్కెట్ క్యాప్ ఒక్కరోజే రూ. 7200 కోట్లకుపైగా తగ్గింది. గత సెషన్లో మార్కెట్ ముగిసే సమయంలో ఇన్ఫోసిస్ షేరు ధర రూ. 1562తో పోలిస్తే 1.12 శాతం తగ్గి రూ. 1544 వద్ద ముగిసింది. హించనటువంటి కార్పొరేట్ పరిణామాల నేపథ్యంలో అత్యంత బలమైన ఐటీ రంగ సంస్థలు కూడా బలహీ నంగా ఉండటం.. ప్రస్తుత ఐటీ మార్కెట్‌కు పరిస్థితికి అద్దం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు.

షేరు పతనం ఎందుకు?
ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ క్షీణతకు ఒక అంతర్జాతీయ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు అవ్వడమే అని తెలుస్తోంది. ఇన్ఫోసిస్ 15 సంవత్సరాల పాటు కంపెనీ ప్లాట్‌ఫామ్స్, కృత్రిమ మేధ సొల్యూషన్స్‌పై పని చేసేందుకు ఒక అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆర్థిక మాంద్యం భయాలు, మార్కెట్లలో అనిశ్చితి కారణంగా తాజాగా 1.5 బిలియన్ డాలర్లు ( భారత కరెన్సీలో రూ. 12,450 కోట్లు) విలువైన ఒప్పందాన్ని సదరు కంపెనీ రద్దు చేసుకుంది.

అప్రమత్తంగా ఇన్వెస్టర్లు..
ఈ డీల్ రద్దు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తం అయ్యారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ ఇన్ఫోసిస్ షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిస్తాయన్న అంచనాలతో మదుపరులు షేర్లను విక్రయించారు. ఇన్ఫీ కొత్త తరం టెక్నాలజీల్లోకి విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని చాలా మంది ఊహించారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో ఇన్ఫీ ఆదాయ మార్గాలు, వృద్ధి అంచనాలపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపింది.

# సైనిక అభిమానులకు చైనా వార్నింగ్



పొరుగు దేశం చైనా.. తన సైనిక ఆయుధాలకు సంబంధించిన ఫోటోలను, వివరాలను సోషల్ మీడియా వేదికల్లో కొందరు పోస్ట్ చేస్తున్నట్టు గుర్తించింది. దీంతో ఇవి దేశ భద్రతకు ప్రమాదకరమని, ఇటువంటి చర్యల వల్ల శత్రువులకు సులువుగా మన ఆయుధాల వివరాలు, స్థావరాల గురించి సమాచారం అందుంతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో చైనా నిఘా వర్గాలు కీలక ప్రకటన చేశాయి. ఫోటోలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. దేశంలోని సున్నితమైన సైనిక పరికరాల ఫోటోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయవద్దని, అవి జాతీయ భద్రతకు ప్రమాదం కలిగిస్తాయని సైనిక ఔత్సాహికులను చైనా హెచ్చరించింది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. వియ్‌చాట్‌లో చైనా కౌంటర్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఈ హెచ్చరికను పోస్ట్ చేసింది. వందల మిలియన్ల మంది యూజర్లు ఉన్న వీబో వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సున్నితమైన సైనిక పరికరాల గురించి పెద్ద ఎత్తున సమాచారం వ్యాప్తి చెందుతుందనే ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపింది. తన బలగాలను చైనా వేగంగా ఆధునీకరిస్తున్నందున ఈ ఫోటోలు సాధారణ సైట్‌గా మారాయి.

'ఇది మంచి అభిరుచి.. కానీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొంతమంది ఔత్సాహికులు జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని చట్టవిరుద్ధంగా పొందడం, వాటిని ఇంటర్నెట్‌లో ప్రసారం చేయడం ద్వారా జాతీయ సైనిక భద్రతను తీవ్రంగా ప్రమాదంలో పడేస్తున్నారు' అని చైనా ప్రభుత్వ భద్రతా మంత్రిత్వ శాఖ వీచాట్‌లో పేర్కొన్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది. 'సైనిక విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, జాతీయ రక్షణ,సైనిక పారిశ్రామిక విభాగాలపై దృష్టి సారించి.. వారు నిర్దేశించిన మార్గాల్లో ప్రయాణించే ఫెర్రీలు లేదా విమానాలల్లో టెలిఫోటో లెన్స్‌లు లేదా డ్రోన్‌లతో రహస్యంగా ఫోటో తీశారు' గూఢచారి సంస్థ తెలిపింది. మొదటిసారి లేదా అప్పుడప్పుడు నేరస్థులు హెచ్చరికను మాత్రమే అందుకుంటారు కానీ నియమాన్ని ఉల్లంఘించి పునరావృతం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది' అని ఏజెన్సీ స్పష్టం చేసింది. ఈ ఫోటోలు విమాన వాహక నౌకల వంటి సైనిక పరికరాలలో సాంకేతిక వివరాలను, పురోగతిని బహిర్గతం చేయగలవని.. పోరాట ప్రభావాన్ని విశ్లేషించడానికి ప్రత్యర్థి దళాలు ఉపయోగించవచ్చని హైలెట్ చేసింది. స్థావరాలు, సైనిక పరికరాల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా రక్షణ ప్రణాళికను ప్రభావితం చేస్తుంది అని పేర్కొంది. సైనిక పరికరాలను రహస్యంగా చిత్రీకరించడానికి టెలిఫోటో లెన్స్‌లు, డ్రోన్‌ల వంటి ప్రొఫెషనల్ పరికరాలను ఉపయోగించిన నేరస్థులకు శిక్ష తప్పదని హెచ్చరించినట్టు నివేదిక తెలిపింది. 2021లో ఫుజియాన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రహస్యంగా చిత్రీకరించిన ఓ వ్యక్తికి దేశ రహస్యాలను అక్రమంగా పొందారనే ఆరోపణలతో చైనా జైలు శిక్ష విధించింది.

# పొగమంచుతో హైవేపై రోడ్డు ప్రమాదం..

ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే స్థానికులు ఏం చేస్తారు. ఆ ప్రమాదానికి గురైన వాహనాల నుంచి గాయపడిన వారిని బయటికి తీసి.. ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడుతారు. ఘటనకు సంబంధించిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తారు. అయితే ఇక్కడ మాత్రం అంతా రివర్స్ అయింది. ఓ వైపు.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఆ వాహన డ్రైవర్ తీవ్ర దుఃఖంలో ఉండగా.. స్థానికులు మాత్రం అందులో నుంచి కోళ్లను ఎత్తుకెళ్లారు. ఉత్తర భారతంలో చలి పులి భయపెడుతోంది. ఉదయం అయినా దట్టమైన పొగమంచు వీడటం లేదు. ఈ క్రమంలోనే రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఇవాళ ఉదయం కొన్ని వాహనాలు ఢీకొన్నాయి. అయితే ఈ వాహనాల్లో ఓ కోళ్ల వ్యాన్ కూడా ఉంది. అయితే ఓ వైపు ప్రమాదం జరిగి.. ఆ వాహనదారులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా.. మరోవైపు.. స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. వ్యాన్ నుంచి కోళ్లను ఎత్తుకెళ్లిపోయారు. వ్యాన్ డోర్లను పగలగొట్టి మరీ స్థానిక ప్రజలు కోళ్లను ఎత్తుకెళ్లడం తీవ్ర సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోను అక్కడే ఉన్న ఓ వ్యక్తి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం పలు వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. అయితే ఆ వాహనాల్లో కోళ్ల లోడ్‌తో వెళ్తున్న ఓ ట్రక్కు కూడా ఉంది. అయితే అది గమనించిన వాహనదారులు, స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను తాళాలు పగలగొట్టి మరీ ఎత్తుకెళ్లడం సంచలనంగా మారింది. ఇక కొందరు అయితే ఒకేసారి నాలుగైదు కోళ్లను చేతిలో పట్టుకుని పారిపోయారు. మరికొందరు ఏకంగా సంచుల్లో వేసుకుని అక్కడి నుంచి జారుకున్నారు. అయితే అక్కడే ఉన్న ఆ ట్రక్కు డ్రైవర్.. తన వాహనం నుంచి కోళ్ళు ఎత్తుకెళ్లద్దని వారికి విజ్ఞప్తి చేసినా.. ఎవరూ వినలేదు. అయితే ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆగ్రా నుంచి కాస్గంజ్‌కు వెళ్తున్న ఓ కోళ్ల ట్రక్కు ఢిల్లీ సమీపంలోని జర్నా నాలా వద్ద దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో కోళ్లను తరలించే ట్రక్కు ఉంది. దాని డ్రైవర్ సునీల్ కుమార్ గాయపడగా.. తనను కాపాడాలని కేకలు వేశాడు. అయితే అది పట్టించుకోని స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను వాహనదారులు, స్థానికులు ఎగబడి మరీ ఎత్తుకెళ్లారు. అయితే రూ.2.5 లక్షల విలువ చేసే కోళ్లు ఉన్నాయని డ్రైవర్ సునీల్ కుమార్ తెలిపాడు. ఈ ఘటనతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని డ్రైవర్ వాపోయాడు. ఈ ఘటనతో సమీపంలో ఉన్న జేవార్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# కన్నడ వివాదం.. బెంగళూరులో ఉద్రిక్తత

కర్ణాటకలో మరోసారి కన్నడ భాష పరిరక్షణ ఉద్యమం తలెత్తింది. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్ల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడలోనే పేర్లు రాయాలని రాజధాని బెంగళూరులో కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు రెచ్చిపోయారు. నేమ్ బోర్డులను చించేసి.. హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలపై దాడులకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలో మరో వివాదం చెలరేగింది. అన్ని దుకాణాల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడ భాషనే ఉపయోగించాలనే డిమాండ్ వెల్లువెత్తింది. ఈ క్రమంలోనే స్పందించిన బెంగళూరు కార్పొరేషన్.. అందరు దుకాణదారులకు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా దుకాణాల ముందు ఉండే నేమ్ బోర్డులపై కన్నడ భాషలో పేర్లు రాయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే కొందరు కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బోర్డులను ధ్వంసం చేయడం, తొలగించడం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని బెంగళూరు తీవ్ర ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు తమ సైన్ బోర్డుల్లో స్థానిక కన్నడ భాషనే ఉపయోగించాలని ఇటీవలే బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో బెంగళూరులో కన్నడ రక్షా వేదికకు చెందిన కార్యకర్తలు ఓ హోటల్‌ను ధ్వంసం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కన్నడ రక్షా వేదిక కార్యకర్తలను అడ్డుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీలోగా బెంగళూరు నగరంలోని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లు.. తమ నేమ్ బోర్డులపై 60 శాతం కన్నడ భాషను ఉపయోగించాలని ఇటీవలె బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లేని పక్షం లో ఆ దుకాణం ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామ ని.. ఆపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుం టామని హెచ్చరికలు జారీ చేసింది. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం సిద్ధ రామయ్య కన్నడ భాషను బాగా ప్రమోట్ చేసే వారు. కర్ణాటకలో నివసించేవారు ఎక్కువగా కన్నడ భాషను ఉపయోగించాలని కోరారు. కన్న డను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన ప్రభుత్వ యంత్రాంగం ఆరు నెలల్లోగా కన్నడ నేర్చుకోవాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇక బెంగళూరు మెట్రో స్టేష న్లలో హిందీ పేర్లను టేప్‌తో కప్పి ఉంచడం గత కాం గ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే జరిగింది.

# దేశంలో 109 కి చేరిన జేఎన్ 1 వేరియంట్..



దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకూ తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. కొత్తగా దేశంలో 529 కొవిడ్ కేసులు బయటపడినట్లు కేంద్రం తెలిపింది. కరోనా ధాటికి మరో ముగ్గురు బలయ్యారు. ఇక జేఎన్ 1 వేరియంట్ కూడా దేశంలో వేగంగా విజృంభిస్తోంది. ఇప్పటికే దేశంలో 109 జేఎన్ 1 కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం 109 జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు.. గత 24 గంటల్లో దేశంలో 529 కరోనా కేసులు వెలుగు చూసినట్లు తెలిపింది. కొవిడ్ బారిన పడి మరో ముగ్గురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4093 కి చేరినట్లు వివరించింది. ఇక కరోనాతో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు కర్ణాటకకు చెందిన వారు కాగా.. మరొకరు గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు.


కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 ఇప్పటివరకు దేశంలోని 7 రాష్ట్రాల్లో వెలుగుచూసింది. ప్రస్తుతం దేశంలో 109 కేసులకు పెరిగాయి. ఇందులో అత్యధికంగా గుజరాత్‌లో నమోదయ్యాయి. గుజరాత్‌లో జేఎన్ 1 వేరియంట్‌కు సంబంధించిన 34 కేసులు వెలుగు చూశాయి. ఇది కాకుండా గోవాలో 18, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళ 5, రాజస్థాన్ 5, తమిళనాడు 4, తెలంగాణ 2.. జేఎన్ 1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. ఇక కేరళలో గత 24 గంటల్లో 353 మంది రోగులు కరోనా బారిన పడ్డారు. అయితే కేరళలో ఒక్కరోజే 495 మంది రోగులు కోలుకోవడం ఉపశమనం కలిగి స్తోంది. గత 24 గంటల్లో కర్ణాటకలో 74 మందికి, తమిళనాడులో 14 మందికి, గుజరాత్‌లో 9 మందికి కరోనా వైరస్ సోకింది.

మరోవైపు కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తజాగా కర్ణాటక ప్రభుత్వం కొత్త సలహా జారీ చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం కరోనా సోకిన వ్యక్తులు 7 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కరోనా సోకిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తుల పట్ల ఆరా తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక బుధవారం ఉదయం 8 గంటల వరకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివరాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటివరకు మొత్తం 4.50 కోట్ల కరోనా కేసులు నమోదయ్యాయని.. మరణాల సంఖ్య 5,33,340 కి పెరిగింది.

ఉత్తేజిత దినపత్రిక



# అటుకులని అలా తింటూ.. ఇలా బరువు తగ్గండి..








అటుకులు.. చాలా మంది ఈజీగా చేసే స్నాక్స్‌లో అటుకులు కూడా ఒకటి. వీటితో పోహా, పాలల్లో కలిపి తినడం, దోశ, ఇడ్లీ పిండిల్లో కూడా వాడతారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఇవన్నీ మనకు తెలియకుండానే వీటిని ఇన్నిరోజులుగా తింటున్నాం. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఫైబర్ కంటెంట్, ఐరన్ కంటెంట్, పొటాషియం వంటి వివిధ రకాల పోషకాలు శరీరానికి శక్తిని. కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తాయి.

ఇది ఇన్సులిన్ మోతాదు మెరుగైన వినియోగాన్ని కూడా నిర్ధారిస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారాన్ని అనుసరించాలనుకునేవారికి అటుకులు బెస్ట్ ఆప్షన్.

కార్బోహైడ్రేట్స్ మన బాడీకి లభించే అత్యుత్తమ పోషకాల్లో ఒకటి. ఇది మన శరీర శక్తి స్థాయిలను పెంచుతుంది. మన శరీరాన్ని సైడ్ ఎఫెక్ట్స్‌కి దూరం చేస్తుంది. అటుకుల్లో ఎక్కువగా కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది బాడీ వెయిట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బరువు నియంత్రణలో అలాగే ఆక్సీకరణ ఒత్తిడిని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. ప్రాసెస్డ్ కార్బోహైడ్రేట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి. మంచి కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఉదయాన్నే అటుకులతో తయారైన పోహా, దద్యోజనం వంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ అవుతుంది. అటుకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఈ అటుకులతో పండ్లు, కూరగాయలు, పెరుగు వంటివి కలిపి కూడా తీసుకోవచ్చు. అదే విధంగా , ఆరోగ్య నిపుణురాలు రిచా గంగాని ప్రకారం ఈ అటుకులు ఆరోగ్యానికి చాలా మంచిది. పోహా తిన్నప్పుడు త్వరగా జీర్ణమవ్వదు. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అదే విధంగా, దీనిని పోహాలా చేసుకుని తినొచ్చు. అందులో ఎక్కువగా కూరగాయలు, పల్లీలు, బఠానీలు వేయాలి. అప్పుడు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇక వీటితో పాటు పాలు, పెరుగు కలిపొచ్చు. వీటితో పాటు పండ్లు కలిపి తినొచ్చు. కాబట్టి తక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అదే విధంగా తక్కువ పరిమాణంలోనే తీసుకోవడం మంచిది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఈ 5 ఆహారాలు న్యాచురల్ స్కిన్‌కేర్‌గా పని చేస్తాయ్..!



సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్ కచ్చితంగా ఉండాల్సింది. వేసవికాలం, వర్షాకాలం.. ఏ సీజన్ అయినా సన్‌స్క్రీన్ కచ్చితంగా అప్లై చేసుకోవాలి. ముఖానికి ట్యాన్ పట్టకూడదన్నా, ఎండ ప్రభావానికి చర్మం పాడవకూడదన్నా... సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవడం తప్పనిసరి. మనం సన్‌స్క్రీన్‌కు చాలా ఖర్చు చేస్తూ ఉంటాం. అయితే, మనం తీసుకునే ఆహారం కూడా సన్‌స్క్రీన్‌లా రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహారం పదార్థాలు.. విపరీతమైన వేడిని నివారించడంలో, మన చర్మాన్ని లోపల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మనం తీసుకునే ఆహారం.. చర్మ సంరక్షణకు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక నీటి కంటెంట్ ఉన్న ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని సోడియం, పొటాషియం, మాంగనీస్ కోల్పోయిన ద్రవం, పోషకాలను తిరిగి నింపడానికి తోడ్పడుతుంది. అధిక వాటర్ కంటెంట్ ఉన్న ఆహారాలు.. మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. సూర్యుని రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి, చర్మం టాన్ అవ్వకుండా కాపాడుతుంది, ఇది చర్మశుద్ధి, ఇతర అనారోగ్యాలను నివారిస్తుంది.









నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యూవీ కిరణాలను నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీరాడికల్స్ కారణంగా.. చర్మ కణాలు దెబ్బతినకుండా రక్షిస్తుంది.

గ్రీన్ టీలో మెండుగా ఉండే రెసిపెరిట్రాల్ పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంట్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, అమైనో యాసిడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడతాయి. శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తుంది. అలర్జీలతో పోరాడుతుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు.. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

మజ్జిగలో పోషకాలు అధికంగా ఉంటాయి. మజ్జిగలో సోడియం, క్యాల్షియం మూలకాలు మెండుగా ఉంటాయి. వీటితోపాటు ప్రొటీన్లు, మినరల్స్ కూడా. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని, పోషకాలను అందిస్తాయి. మజ్జిగ శరీరంలో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపించేస్తుంది. అలాగే జీవక్రియ రేటును పెంచి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. దీనిలోని పోషకాలు సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది ముడతలు, ఫైన్ లైన్లను నివారిస్తుంది.

టమాటాలోని లైకోపీన్, రేడియేషన్‌లను గ్రహిస్తుంది. సన్‌బర్న్ ప్రమాదాలను నివారిస్తుంది. టమాటాలోని యాంటీఆక్సి డెంట్లు.. సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

కొబ్బరి నీళ్లను సహజమైన మాయిశ్చరైజర్ అని పిలుస్తుంటారు, ఇది చర్మానికి పోషణ అందిస్తుంది. కొబ్బరి నీళ్ల రోజూ తాగితే చర్మం మృదువుగా, తేమగా ఉంచుతాయి. కొబ్బరి నీళ్లలోని పోషకాలు.. చర్మంలోని మలినాలను తొలగించి స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఫ్యాషన్‌గా కనిపించాలనుకుంటే...





ఫ్యాషన్ ప్రపంచంలో ఆడవారికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి వయసు పెరిగినా కూడా చూడడానికి ఫ్యాషన్‌గా కనిపించాలని వారు ఎంచుకునే ప్రతి వస్తువును అందంగా యూనిక్‌గా ఉండాలని చూసుకుంటుంది.

మరీ ముఖ్యంగా యాక్సెసరీస్, బట్టల ఎంపిక విషయంలో కొన్ని టిప్స్ ఫాలో అవుతారు. ఇందులో మహిళలు ధరించే నగలు, హెయిర్ స్టైల్స్, హ్యాండ్ బ్యాగ్స్, బట్టలు, వాచెస్, హై హీల్స్ ఇలా ఎన్నో.. ఎన్నెన్నో ఉంటాయి. అయితే.. ఇలాంటి వాటిలో మరికొన్ని వస్తువులు కూడా మీరు ఫ్యాషన్‌గా కనిపించేందుకు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం.

గతంలో ఒడ్డాణాలు ఉండేవి. అవే కాస్త మోడ్రన్‌గా మారి స్లిమ్ బెల్ట్, హిప్ బెల్ట్‌గా వచ్చాయి. దీని వల్ల బాడీషేప్ చక్కగా కనిపిస్తుంది. అటూ సాంప్రదాయమైన డ్రెస్సెస్, ఇటు మోడ్రన్ డ్రెస్సెస్.. ఇలా ఎలాంటి డ్రెస్సెస్‌పైనా కూడా సెట్ అయిపోతాయి. ఇవి బ్లేజర్స్‌పై కూడా బాగుంటాయి. ప్రజెంట్ మార్కెట్లో చాలా మోడల్స్, మెటల్స్ ఇలా ఎలా అయినా దొరుకతాయి. అయితే బ్లేజర్స్‌పై వాడాలంటే బ్లాక్, హాఫ్ వైట్‌లోవి ఎంచుకోవచ్చు.

చీరలు కట్టుకున్నప్పుడు ఇలా రెడీ అయితే లుక్ అదిరిపోద్ది.. సన్ గ్లాసెస్ అటూ ఫ్యాషన్‌గా కనిపిస్తూనే ఇటు కళ్ళని కూడా కాపాడుతుంది. ఇది చాలా మంది కేవలం బీచెస్‌కి వెళ్ళినప్పుడు మాత్రమే పెట్టుకుంటారు. కానీ, అలా కాదు ఎండలో బయటికి వెళ్ళినప్పుడు ఎప్పుడైనా వేసుకోవచ్చు. అయితే, అందుకోసం మీరు చక్కగా మీకు సూట్ అయ్యే సన్ గ్లాసెస్‌ని ఎంచుకోవచ్చు. వాచెస్ కూడా మీ ఫ్యాషన్ ట్రెండ్‌ని పెంచుతాయి. మనలో చాలా మంది డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే వాచెస్‌ని పెట్టుకుంటారు. దీని వల్ల మరింత ఫ్యాషన్‌గా కనిపిస్తారు. అందుకోసం మీరు మంచి అందమైన, బ్రాండెడ్ వాచెస్ ఎంచుకోవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది స్మార్ట్ వాచెస్ వాడుతున్నారు. అలా అయినా వాడొచ్చు. లేదా బ్రాస్‌లెట్స్‌ని కూడా ట్రై చేయొచ్చు అదే విధంగా నెక్‌పీస్, బ్యాంగిల్స్, చెవిపోగులు కూడా మనల్ని ఫ్యాషన్ ఐకానిక్‌గా కనిపిస్తాయి. చెవులు, చేతులు, మెడపై ఇలా వీటిని కూడా స్టేట్‌మెంట్ పీసెస్ ఎంచుకోండి. ముక్కెర పెట్టుకోవాలనుకుం టున్నారా.. ఇలాంటివి బావుంటాయ్.. హ్యాండ్ బ్యాగ్స్.. హ్యాండ్ బ్యాగ్స్ అనేవి కూడా మీ ఫ్యాషన్‌ని ఎలివేట్ చేస్తాయి. కాబట్టి, మంచి హ్యాండ్ బ్యాగ్ ట్రై చేయండి. ఇందులో బ్రాండ్‌వి అయితే బావుంటాయి. అందుకోసం డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదండి.. మన బడ్జెట్‌ని కూడా ఎంచుకోవచ్చు. అదే విధంగా, ఒకటే బ్యాగ్ కాకుండా ఓ రెండు మూడు కొని పెట్టుకోండి. అవి అకేషన్‌ని బట్టి స్టైల్ చేయొచ్చు. ఇందులో మీ బ్యూటీ ప్రోడక్ట్స్‌ని కూడా ఈ బ్యాగులోనే పెట్టుకు నేలా ప్లాన్ చేయండి. అందుకోసం ముందుగానే అన్ని ఆలోచించి వాటిని కొనడం మంచిది.

# పిల్లల్ని ఇలా అస్సలు కూర్చోనివ్వకండి..



మనం కూర్చునే పొజిషన్‌ని బట్టి కూడా హెల్త్ కండీషన్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలు ఒక్కోసారిఆకారంలో కూర్చుంటారు. అలాంటప్పుడు ఏం జరుగుతుంది.. ఏమైనా సమస్యలొస్తాయా.. రాకుండా ఏం చేయాలో తెలుసుకోండి.

పిల్లలకి ఎన్నో అలవాట్లు ఉంటాయి. వారు తెలిసి తెలియక చేసే కొన్ని పనులు పెద్దవారికి చాలా ఇష్టం. వారి బుజ్జి బుజ్జి మాటలు, బుడి బుడి నడకలు, కాస్తా తింగరి చేష్టలు ఇలాంటివన్నీ కూడా వారు ఎదుగుతున్న క్రమంలో పెద్దవారు బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లలు కూర్చునే విధానంలో చాలా కొత్తదనం ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కోలా కూర్చుంటారు. అలా కూర్చునే విధానంలో %ఔ% ఆకారంలో కూర్చుంటారు. ఇది కాస్తా వింతగా ఉన్నా మనకి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇలా పిల్లలు కూర్చోగలరు కానీ, పెద్దలు కూర్చోలేరు. పిల్లలు ఎంతసేపైనా ఇలా కూర్చోగలరు. కానీ, నిజానికి అస్సలు అలా కూర్చోకూడదని చెబుతున్నారు నిపుణులు. ఇలా కూర్చుంటే వెంటనే వారిని అలా కూర్చోకూడదని తెలియజేయాలి. ఏం జరుగుతుందంటే.. కొంత మంది పిల్లలు కాస్తా తక్కువ సమయం ఇలా కూర్చుంటే.. మరికొంత మంది పిల్లలు ఎక్కువసేపు ఇలా కూర్చుంటారు. అయితే, ఇదే అలవాటుగా మారితే అది వారి శరీర ఆకృతి, కదలికలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇలా కూర్చున్నప్పుడు కండరాలు బలపడవు. ఎందుకంటే ఈ భాగంలోని కండరాలు ఎలాంటి పనిచేయవు. ఇలా కూర్చుంటే వెన్నెముక కండరాలు బలహీనమవుతాయి. ఈ పోశ్చర్ కారణంగా కండరాలు వంకరగా మారతాయి.

ఈ పోశ్చర్‌లో కూర్చున్న పిల్లలకి ఎముకలకి సంబంధించిన వ్యాధులు, యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ సమస్యలు, వెన్నునొప్పి మొదలైన సమస్యలొస్తాయి. కూర్చున్నప్పుడు బ్యాలెన్స్ తగ్గుతుంది. దీంతో ఎదుగుదల ఉండదు. నడిచేటప్పుడు పాదాల ఎదుగుదల ఉండదు. నడుము సమస్యలు, నడుము బలహీనంగా మారడం, కండరాల బలహీనమవ్వడం వంటి సమస్యలొస్తాయి. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలు, బ్రెయిన్ ఎదుగని పిల్లలు, తొడ కండరాల సమస్యలు ఉన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చుంటారు.


పిల్లలు ఇలా కూర్చున్నప్పుడు వెంటనే వారికి చెప్పి మామూలుగా కూర్చోమని చెప్పాలి. అదే విధంగా, బయటకి వెళ్ళి ఆడుకోమనండి. ఎక్కువసేపు ఒకే పోశ్చర్‌లో కూర్చోకుండా చూడండి. అవసరమనుకుంటే డాక్టర్స్ హెల్ప్ తీసుకోండి. పిల్లలు ఈ పొజిషన్‌లో కూర్చోకుండా చూడండి. ఒక్కసారిగా ఈ అలవాటుని దూరం చేయాలంటే కష్టం. కానీ, మెల్లిమెల్లిగా ఈ అలవాటుని దూరం చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# పిల్లలకి మసాజ్ చేసే ఆయిల్‌ని ఇంట్లోనే తయారుచేయండిలా









సాధారణంగా పిల్లలకి స్నానం చేయించే ముందు నూనెతో మసాజ్ చేస్తారు. దీని గురించి బయట నుంచి కొనుక్కొని మసాజ్ చేస్తారు. అలా బయట నుంచి తీసుకొచ్చింది కాకుండా ఇంట్లోనే

పిల్లల జుట్టు, స్కిన్ పెద్దలతో పోలిస్తే డిఫరెంట్‌గా ఉంటాయి. వారు వాడే ప్రోడక్ట్స్‌లో ఏదైనా కెమికల్స్ ఉంటే అది స్కిన్, హెయిర్‌పై నెగెటివ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. పిల్లలకి బాత్ ఆయిల్స్ ప్రోడక్ట్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేడు మార్కెట్లో చాలా ప్రోడక్ట్స్ అందుబాటులో ఉంటున్నాయి. అవన్నీ కూడా ఎంత వరకూ సురక్షితమో తెలుసుకోవాలి. అందుకే, ఎలాంటి కెమికల్స్ లేకుండా ఇంట్లోనే తయారు చేయాలి.

బేబి హెయిర్ ఆయిల్‌ని తయారు చేసేందుకు ముందుగా ఆముదం తీసుకోండి. అదే విధంగా, స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఓ కప్పు తీసుకోండి. అందులో మీకు కావాలంటే ఓ చుక్క లావెండర్ ఆయిల్ కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. ఇలా తయారైన ఆయిల్‌ని బేబి స్కిన్, హెయిర్‌కి కూడా అప్లై చేయొచ్చు. ఇవి గుర్తుపెట్టుకోండి.. ఈ నూనెని తయారు చేయడానికి మీరు కొబ్బరి నూనెతో పాటు ఆలివ్ ఆయిల్‌ని వాడినప్పుడు అవి స్వచ్ఛమైనవే తీసుకోవాలి. ఇందుకోసం కొబ్బరినూనెని ఇంట్లోనే తయారు చేయొచ్చు. ఇవి స్వచ్ఛంగా లేకపోతే చాలా చర్మ సమస్యలు వస్తాయి.

డబుల్ బాయిల్.. బేబి ఆయిల్ అప్లై చేసేటప్పుడు డబుల్ బాయిల్డ్ మెథడ్‌లో ఆయిల్‌ని వేడి చేయండి. చాలా మంది ఓ గిన్నెలో నేరుగా వేడి చేస్తారు. కానీ, అస్సలు అలా చేయొద్దు. డబుల్ బాయిల్ మెథడ్‌లో నూనె వేసి వేడి చేసి దాంతో మసాజ్ చేయండి. ఇలా తయారుచేసిన నూనెని ఓ గాజు సీసాలో ఉంచండి. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్టకపోవడమే మంచిది. అలాగే ఆయిల్‌ని ఎండలో పెట్టండి. పెద్దవారు ఏదైనా బ్యూటీ ప్రోడక్ట్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేస్తాం. కొంచెం తీసుకుని చేతికి రాస్తారు. అలానే ఇప్పుడు రాయండి. ఏం ఇబ్బంది లేకపోతే అప్పుడు మాత్రమే వాడండి. వాడే ముందు కూడా ఓ సారి వారి చేతిపై కాస్తా రాసి చూడండి. ఎలాంటి సమస్య రాకపోతే అప్పుడు జుట్టుకి, చర్మంపై మసాజ్ చేసి స్నానం చేయించండి. అయితే ఎక్కువ రోజులు నూనెని వాడొద్దు. ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసిన నూనెని మాత్రమే వాడండి. అయితే, ఇవన్నీ కూడా స్వచ్ఛమైనవి వాడితే మరీ మంచిది.

# అబార్షన్ కావాలని ట్యాబ్లెట్స్ వాడుతున్నారా..



అబార్షన్ చేయించుకునేందుకు నేడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో ట్యాబ్లెట్స్ వేసుకోవడం కూడా ఓ పద్ధతి. దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. కొంతమంది పిల్లలు అప్పుడే వద్దనుకుంటారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అయినా ప్రెగ్నెంట్ అయితే.. ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి. అంతేకానీ, సొంత వైద్యం వాడొద్దు. వీటితో పాటు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వర్తుర్ మణిపాల్ హాస్పిటల్ గైనకాలజీ కన్సల్టెంట్ డా. హీరా మర్ది మాటల్లో తెలుసుకోండి. గర్భస్రావం అనేది గర్భంలో ఏర్పడిన పిండాన్ని తీసేయడం. ఇందుకోసం డాక్టర్స్ 10 వారాల వరకూ గర్భాన్ని తొలగించడానికి ట్యాబ్లెట్స్‌ని ఇస్తారు. దీని వల్ల గర్భస్రావం తగ్గుతుది. మొదటి ఏడు వారాల్లోపు మాత్రల తో గర్భాన్ని తొలగించడం అవుతుంది.ప్రకారం, మాత్రల్ని వాడి గర్భంలో 7 వారాల, 49 రోజుల్లోగా గర్భ స్రావం చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థల ప్రకారం, వైద్య గర్భ స్రావానికి 10 వారాల సమయం ఉంటుంది. కానీ, ఇది డాక్టర్స్ మాత్రమే పరీక్షించి చెబుతారు. సాధారణంగా, ఈ సందర్భంల ఎన్ని వారాలు గడిచిపోయాయో తెలుసుకోవడానికి లాస్ట్ పీరియడ్స్ గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్స్ ప్రకారం, మీరు నివసిస్తున్న ప్రదేశాలు బట్టి కూడా చట్టాలు భిన్నంగా ఉంటాయి. డాక్టర్స్ సూచించిన ప్రకారం మెడిసిన్ తీసుకుంటే మంచిది. అయితే, ఈ మెడిసిన్ తీసుకునేటప్పుడు మీరు కొన్ని సమస్యల్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. అవి హార్మోన్ల మార్పులు, తిమ్మిర్లు, నొప్పులు ఉంటాయి. పీరియడ్స్ టైమ్‌లో బ్లీడింగ్ నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు. రక్తస్రావం మరికొన్ని రోజులు ఎక్కువగా ఉండొచ్చు. కొందరికి విపరీతమైన వికారం, అలసట, బలహీనత కూడా ఉంటుంది. ఇది కొద్దిగా ఉంటాయి. చాలా రోజుల పాటు సమస్య ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. మీరు అబార్షన్ గురించి వెళ్ళినప్పుడు డాక్టర్స్ అవసరమైన చర్యలు తీసుకుంటారు.

# నాలుగు లైన్ల నేషనల్ హైవే..



ఏపీ: జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఒంగోలు నుండి కత్తిపూడి వరకు గల ఈ రహదారిని నాలుగు భాగాలుగా విభజించి, మొదటి దశలో లక్ష్మీపురం-పెదన రోడ్డు విస్తరణకు రూ.4,200 కోట్లు విడుదల చేశారు. కోర్టు కేసుల కారణంగా పశ్చిమ గోదావరి జిల్లాలో రోడ్డు నిర్మాణం ఆలస్యమవుతోంది. త్వరలోనే సమస్యలు పరిష్కరించి పనులు వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు.

బ్రిటీష్ కాలంలో కోస్తా తీరంలో ఉన్న రోడ్డును ఆ తర్వాత నేషనల్ హైవే 216గా విస్తరించారు. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం 2015లో పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మొత్తం పనులు 2023 నాటికి పూర్తయ్యాయి. ఈ హైవే అందుబాటులోకి రావడంతో ఒంగోలు వైపు నుంచి విశాఖపట్నం, ఒడిశా, కోల్‌కతా వైపు వెళ్లే వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. నేషనల్ హైవే 16కు ప్రత్యామ్నాయంగా ఈ 216 నేషనల్ హైవే ఉపయోగంగా ఉంది. గుంటూరు, విజయవాడ వైపు ఏదైనా ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటే ఒంగోలు నుంచి ఈ హైవే 216 వైపు వాహనాలను మళ్లిస్తున్నారు.

ఈ హైవే ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలో త్రోవగుంట దగ్గర నుంచి కాకినాడ జిల్లా కత్తిపూడి వరకు దాదాపు 250 కిలోమీటర్ల మేర రోడ్డును అభివృద్ధి చేశారు. ఈ నేషనల్ హైవే బాపట్ల, మచిలీపట్నం, నరసాపురం, అమలాపురం, కాకినాడ సబ్ డివిజన్లను కలుపుతూ సాగుతుంది. కోస్తా తీర ప్రాంత ప్రజలకు ఈ హైవే అనుకూలంగా ఉంది. ప్రకాశం జిల్లా ఒంగోలు దగ్గర చెన్నై- కోల్‌తా జాతీయ రహదారికి దగ్గరగా ఉండటంతో వాహనాల రాకపోకలు ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో ఈ నేషనల్ హైవే 216నునాలుగు లైన్లుగా అభివృద్ధి చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నిర్ణయించారు.. సర్వే కూడా చేశారు.

ఈ జాతీయ రహదారిని ఒంగోలు నుంచి కత్తిపూడి వరకు నాలుగు భాగాలుగా విభజించారు. ఒంగోలు నుంచి బాపట్ల వరకు ఒక భాగం, బాపట్ల నుంచి పెదన వరకు మరొక భాగం, పెదన నుంచి లక్ష్మీపురం వరకు ఇంకో భాగం, లక్ష్మీపురం నుంచి కత్తిపూడి వరకు చివరి భాగంగా విభజించారు. మొదటి దశలో లక్ష్మీపురం-పెదన రోడ్డు విస్తరణకు రూ.4,200 కోట్లు విడుదల చేశారు. లక్ష్మీపురం-పెదన రోడ్డును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. భూసేకరణ, రోడ్డు పనులు చేస్తారు.. బ్రిడ్జిల నిర్మాణాలు చేపడతారు. ఈ మేరకు అధికారులు ఈ పనుల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో లోసరి నుంచి చించినాడ వరకు రోడ్డు నిర్మాణం ఆలస్యం అవుతోంది. దీనికి సంబంధించిన డీపీఆర్ ఇంకా పెండింగ్‌లో ఉంది. సీతారాంపురం నుండి ఈ రోడ్డును ఏ వైపుకు మళ్లించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కోర్టు కేసుల కారణంగా పనులు ఆలస్యం అవుతున్నాయి. ప్రస్తుతం చించినాడ మీదుగా 216 జాతీయ రహదారి ఉంది. కోనసీమ జిల్లాలోని దిండి నుంచి సీతారాంపురం వరకు 216 రహదారిని బైపాస్‌గా నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ పనుల్లో రాజుల్లంక, రామేశ్వరం మధ్య వంతెన నిర్మాణం కూడా ఉంది. దీని కోసం భూసేకరణ పూర్తయింది. కొత్తగా ప్రతిపాదించిన నాలుగు లైన్ల రోడ్డు ఈ మార్గం గుండా వెళుతుందా లేదా అనే సందేహాలు ఉన్నాయి. ఈ బైపాస్ రోడ్డు కోసం చేస్తున్న భూసేకరణపై ఒక రైతు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో భూసేకరణ పూర్తయినా వంతెన, రోడ్డు పనులు ప్రారంభకాలేదట.. అందుకే డీపీఆర్ సిద్ధం కాలేదు అంటున్నారు. కోర్టు కేసు క్లియర్ అయిన వెంటనే వశిష్ఠ వారధితో పాటు రోడ్డు పనులను వేగవంతం చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు.

# రూ.11 లక్షలు కట్టొద్దు, రూ.1.50 లక్షలు కడితే చాలు..



## డ్రోన్‌తో పాటు బ్యాటరీ సెట్‌తో కలిపి మొత్తం ఐదు బ్యాటరీ సెట్లను ఇస్తారు

ఏపీ: దేశంకోసం ప్రాణాలర్పించిన సైనికులు ఇక రైతుల కోసం పనిచేయనున్నారు. 'దేశ సేవ నుంచి పల్లె సేవకు' అనే కొత్త పథకం ద్వారా మాజీ సైనికులకు వ్యవసాయ డ్రోన్లు అందించి ఉపాధి కల్పిస్తారు. శిక్షణతో డ్రోన్ పైలట్లుగా మారి, పురుగు మందులు పిచికారీ చేస్తూ ఆదాయం పొందవచ్చు.

దేశానికి సైనికులుగా సేవలందించిన వారు ఇప్పుడు రైతుల సేవకు సిద్ధమవుతున్నారు. పదవీ విరమణ చేసిన మాజీ సైనికులకు ఉపాధి కల్పించేందుకు మరో కొత్త పథకం ప్రారంభించారు. సైనిక సంక్షేమ శాఖ, కోరమాండల్ ఇంటర్నేషనల్ కలిసి 'దేశ సేవ నుంచి పల్లె సేవకు' అనే పథకాన్ని మొదలుపెట్టాయి. ఈ పథకం ద్వారా మాజీ సైనికులకు వ్యవసాయ డ్రోన్లను అందిస్తారు. ఈ పథకం కింద ఆసక్తి ఉన్న మాజీ సైనికులకు దక్ష అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్ వ్యవసాయ డ్రోన్లను ఇస్తుంది. ఒక్కో డ్రోన్ విలువ రూ.11 లక్షల వరకు ఉంటుంది.. కానీ మాజీ సైనికులు మొదట రూ.1.50 లక్షలు చెల్లించి డ్రోన్‌ను పొందవచ్చు. ఇక మిగిలిన డబ్బు ఎలా చెల్లించాలి, రాయితీ ఎంత అనే వివరాలు ఒప్పందంలో ఉంటాయి. డ్రోన్‌కు ఏడాది పాటు గ్యారెంటీగా కూడా ఉంటుంది. డ్రోన్‌తో పాటు బ్యాటరీ సెట్‌తో కలిపి మొత్తం ఐదు బ్యాటరీ సెట్లను ఇస్తారు. ఈ డ్రోన్ ద్వారా రోజుకు 30 ఎకరాల్లో పురుగుల మందును పిచికారీ చేయొచ్చు.

మాజీ సైనికులకు దక్ష అన్ మ్యాన్డ్ సిస్టమ్స్ చిన్న, మధ్య తరహా వ్యవసాయ డ్రోన్‌లను నడపడానికి శిక్షణ ఇస్తుంది. శిక్షణ పొందిన వారికి డీజీసీఏ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) ధ్రువీకరణ పత్రం ఇస్తుంది.. దీని ద్వారా వారు లీగల్ డ్రోన్ పైలట్ అవుతారు. వారి పేరు, లైసెన్స్ వివరాలను డీజీసీఏ వద్ద నమోదు చేస్తారు. సైనిక సంక్షేమ శాఖ ఒక్కొక్కరికీ రూ.80 వేలు భరిస్తుంది. శిక్షణ హైదరాబాద్ లేదా చెన్నైలో జరుగుతుంది. 10 రోజుల పాటూ శిక్షణ పూర్తయిన తర్వాత పురుగు మందులు పిచికారీ చేసే పనిని కోరమాండల్ కంపెనీ ఇస్తుంది. ఈ లైసెన్స్ ఉంటే నిఘా డ్రోన్‌లను కూడా ఆపరేట్ చేయవచ్చు. మాజీ సైనికులకు పురుగు మందులు పిచికారీ చేసేందుకు కోరమాండల్ కంపెనీ ఉపాధి కల్పిస్తుంది. ఇలా ఎకరాకు రూ.400 నుంచి రూ.500 వరకు సంపాదించవచ్చు అంటున్నారు.

ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాజీ సైనికుల కోసం ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఏపీ మాజీ సైనికుల కార్పొరేషన్‌ను రూ.10 కోట్ల కార్పస్ ఫండ్‌తో ఏర్పాటు చేయనున్నారు. "దేశ సేవ నుంచి పల్లె సేవకు" అనే పథకం ద్వారా మాజీ సైనికులకు డ్రోన్లను అందించి, ఉపాధి కల్పిస్తామన్నారు రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్. ఆర్మీ నుంచి రిటైర్ అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం కోసం చూడకుండా.. ఇలాంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ సంచాలకుడు బ్రిగేడియర్ వెంకటరెడ్డి.

# శ్రీవారికి బంగారు లక్ష్మీ పతకం కానుక..



తిరుమల: శ్రీవారికి ఇశాళ భక్తులు కానుకలు సమర్పించారు. ఈ మేరకు బెంగళూరుకు చెందిన భక్తుడు శ్రీవారికి రూ.25 లక్షల విలువైన వజ్ర వైఢూర్యాలు పొదిగిన బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందజేశారు. అదేవిధంగా, మరో భక్తుడు అన్నప్రసాద ట్రస్టుకు కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. ఆగష్టు 16న గోకులాష్టమి సందర్భంగా గోసంరక్షణ శాలలో గోపూజ నిర్వహించనున్నారు. అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19 నుండి 21 వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి.

భక్తులు వారి ఆర్థిక పరిస్థితికి తగిన విధంగా రూపాయి నుంచి రూ.కోట్ల వరకు ఇస్తుంటారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తుంటారు. ఈ విరాళాలతో భక్తులకు ఉచిత అన్నప్రసాదం, పేదలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య వంటి సేవా కార్యక్రమాలు చేపడతారు. కొందరు భక్తులు బంగారం, వెండి, విలువైన వస్తువుల్ని స్వామివారికి అందజేస్తుంటారు. తాజాగా బెంగళూరుకు చెందిన భక్తుడు తిరుమల శ్రీవారికి ఖరీదైన కానుకను అందించారు.

భోగ శ్రీనివాసమూర్తికి అలంకరించేందుకు బెంగుళూరుకు చెందిన శ్రీ కెయం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం రూ.25 లక్షలు విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. దాతల్ని అడిషనల్ ఈవో అభినందించారు. ఇవాళ బెంగళూరుకు చెందిన మరో భక్తుడు ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం అందజేసిన సంగతి తెలిసిందే.

**టిటిడి గోసంరక్షణ శాలలో వార్షిక గోపూజ**

'టిటిడి శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి సందర్భంగా వార్షిక గోపూజను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం రోజున ఉదయం శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం తదుపరి వేణుగానం, వేద పఠనం తదితర కార్యక్రమాలు చేపడుతారు. అటు తర్వాత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో గోపూజ, హారతి తదితర కైంకర్యాలు చేపడుతారు. ఈ సందర్భంగా టిటిడి వేద పాఠశాల ద్వారా వేద పఠనం, హింధూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్ కళాకారుల ద్వారా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి' అని టీటీడీ తెలిపింది.

**ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు**

'అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19-21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుందు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. ఆగష్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృతస్సంగ్రహణం నిర్వహిస్తారు' అని తెలిపారు.

'ఆగష్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు. ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు' అని టీటీడీ ప్రకటనలో తెలిపింది.



# పులివెందులలో రీ పోలింగ్

పులివెందుల: జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి రెండు కేంద్రాల్లో రీపోలింగ్‌కు ఎస్ఈసీ ఆదేశించింది. ఇవాళ రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరుగుతోంది. కడప వైఎస్సార్ జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మంగళవారం ఉప ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. అయితే, జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఎన్నికల సంఘానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అటు S.E.Cకి కూడా రీ పోలింగ్ నిర్వహించాలని ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో రెండు కేంద్రాల్లో రీపోలింగ్‌ను.. ఏపీ ఎన్నికల సంఘం నిర్వహిస్తోంది. అచ్చువేల్లి, కొత్తపల్లె గ్రామాల్లోని 3, 14 పోలింగ్ కేంద్రాల్లో.. ఈ రీ పోలింగ్ జరుగుతోంది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల రీపోలింగ్‌ను వైసీపీ బహిష్కరిస్తున్నట్టు ఎంపీ అవినాష్ రెడ్డి ప్రకటించారు. చంద్రబాబు ప్రభుత్వం ఆపరేషన్ రిగ్గింగ్‌ను చాలా గొప్పగా చేశారని ఆయన మండిపడ్డారు. పులివెందులలో ఒక కొత్త సంస్కృతికి చంద్రబాబు తెరలేపారని.. ఇదే పరిస్థితి భవిష్యత్తులో చాలా చోట్ల చేయవచ్చని అన్నారు.

# అక్కడ కొరియన్ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు..

ఏపీ: కొరియన్ సినిమాలంటే మనలో కొందరికి ఇష్టం.. కొరియన్ ఫుడ్ అంటే ఇంకొందరికి ఇష్టం.. కొరియన్ సినిమాలంటే ఏ ఓటీటీలోనో చూసేయొచ్చు. కానీ కొరియన్ రుచులు టేస్ట్ చేయాలంటే.. అలాగే కొరియన్ స్టైల్ డ్రెస్సులు వంటివి కావాలంటే.. కాస్త ఆలోచించాల్సిందే. కానీ ఏపీలోని ఆ జిల్లావాసులకు మాత్రం ఇబ్బంది లేదు. ఎందుకంటే అక్కడ కొరియన్ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లు వెలిశాయ్ మరి. అదెక్కడ అనుకుంటున్నారా.. అదే అనంతపురం జిల్లా.. రాయలసీమలోని అనంతపురం జిల్లా పెనుకొండకు వెళ్తే.. కొరియన్ ఫుడ్ టేస్ట్ చేయొచ్చు. అలాగే కొరియన్లకు సంబంధించిన అనేక పదార్థాలు ఇక్కడ కనిపిస్తాయి.

అనంతపురం జిల్లాలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి కూడా జరుగుతోంది. అయితే కియా పరిశ్రమ కొరియాది కావటంతో ఇందులో కొరియన్లు కూడా ఎక్కువ మంది పనిచేస్తున్నారు. సుమారుగా 400 మంది కొరియన్లు ఇందులో పనిచేస్తున్నారు. వీరంతా కియా ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న టౌన్‌షిప్‌తో పాటుగా పెనుకొండ, గోరంట్ల మండలంలోని పాలసముద్రం ప్రాంతాల్లో నివశిస్తున్నారు. అయితే కొరియన్ల ఆహారానికి మనం తినే తిండికి తేడా ఉంటుంది కదా. అందుకోసమని కొరియన్లకు కావాల్సిన నిత్యావసర సరకులతో ప్రత్యేకంగా సూపర్‌బజార్ ఏర్పాటు చేశారు. అలాగే కొరియావాసుల కోసం ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా రెస్టారెంట్లు కూడా వెలిశాయి. వీరి కోసం ప్రత్యేకంగా స్మోకింగ్ జోన్, సెలూన్ కూడా అందుబాటులో ఉన్నాయి.

ఇక కొరియన్లలో ఎక్కువమందికి నాన్ వెజ్ అంటే మక్కువ ఎక్కువ. దీంతో ఇక్కడి రెస్టారెంట్లలో ప్రత్యేకంగా కొరియన్ వంటకాలు కూడా అందుబాటులో ఉన్నాయి. పెనుకొండ శివార్లలో సియోల్ స్టోర్ పేరుతో ఏర్పాటు చేసిన సూపర్ బజార్‌లో కొరియన్ల కోసం ప్రత్యేకంగా దుస్తులు, బియ్యం వంటివి కూడా అందుబాటులో ఉన్నాయి. వారి కోసం కొరియా నుంచే కాకుండా రష్యా, థాయిలాండ్, మయన్మార్ దేశాలకు చెందిన బియ్యం వెరైటీలను ఇక్కడ అందుబాటులో ఉంచారు. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ సియోల్ స్టోర్‌లో కాలిఫోర్నియా ప్రీమియం రకపు బియ్యం ధర తెలిస్తే మనమైతే కళ్లు తేల్చేశాం. ఎందుకంటే ఈ రకం బియ్యం పది కేజీలు రూ.7,500 మరి. ఇక కిమిచి అనే పదార్థం అయితే కేజీ రూ.900. ఎవరైనా కొరియన్ రుచులు టేస్ట్ చేయాలంటే ఇక్కడకు వెళ్లొచ్చు.

# అన్నదాత సుఖీభవ డబ్బులు పడలేదా..

ఏపీ: ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.7 వేలు జమ చేసింది. ఇంకా డబ్బులు రాని రైతులు ఈ-కేవైసీ, ఆధార్ అనుసంధానం వంటి సమస్యలను సరిదిద్దుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. రైతులు టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా రైతు సేవా కేంద్రంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చు. రైతులు అర్హత తెలుసుకోవడానికి మన మిత్ర వాట్సాప్ ద్వారా ఆధార్ నంబర్‌ను పంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఒక్కొక్కరికి రూ.7వేలు చొప్పున బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసింది. అయితే అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కొందరు రైతులకు ఇంకా అందలేదు. ఈ కేవైసీ పూర్తి కాకపోవడం, ఆధార్ అనుసంధానం లేకపోవడం, బ్యాంక్ అకౌంట్‌లు పనిచేయకపోవడం వంటి కారణాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు డబ్బులు రానివారికి ప్రభుత్వం వారికి మరో అవకాశం ఇచ్చింది.. ఈ సమస్యలు సరిదిద్దుకుంటే అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు అకౌంట్‌లో జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

చాలా మంది రైతులు బ్యాంకులో పెద్దగా లావాదేవీలు చేయలేదు.. వారి ఖాతాలు పనిచేయకుండా పోయాయి. వెంటనే బ్యాంకులకు వెళ్లి యాక్టివ్ చేసుకోవాలని సూచిస్తున్నారు. భూమి రికార్డులకు ఆధార్ అనుసంధానం చేయాలని.. సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు రాని రైతులకు ఏవైనా అనుమానాలు ఉంటే.. ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

# మరో ఐదు ఐటీ కంపెనీలు.. భూములు కేటాయింపు..

**రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు**

ఏపీ: పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా



విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డులో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ.19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.

సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ.15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ.1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఇక ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్-2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ.4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు.

పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ.1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ.1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.



## ఉచిత బస్సు ప్రయాణం.. గుర్తించుకోవాల్సిన రూల్స్...

ఏపీ: ఏపీ ప్రభుత్వం మహిళలకు ఆగస్ట్ 15 స్వాతంత్ర్య దినోత్సవ కానుక అందించనుంది. ఆగస్ట్ 15 నుంచి ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి రానుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రకటించింది. అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పేరుకు సంబంధించి సోషల్ మీడియాలో వార్తలు, పోస్టులు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి 'స్త్రీశక్తి' అనే పేరు పెట్టినట్లు నెట్టింట ఓ టికెట్ చక్కర్లు కొడుతోంది. అయితే అది డమ్మీ టికెట్ అని, ఉచిత బస్సు పథకం పేరు ఇంకా ఖరారు కాలేదని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు నోటి నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించి పేరు బయటకు వచ్చింది.

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రకాశం జిల్లాలో పర్యటించారు. దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పేరును బయటపెట్టేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నట్లు ప్రకటించారు. స్త్రీశక్తి పథకం కింద మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చన్న సీఎం.. ఈ పథకం అమలుతో రాష్ట్రంలోని రూ.2.62 కోట్ల మంది మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందన్నారు.

మహిళా సాధికారతను ప్రోత్సహించడంతో పాటుగా మహిళలకు ఆర్థికంగా సహాయపడాలనే ఉద్దేశంతో ఈ ఉచిత బస్సు పథకం అమలు చేయనున్నారు. ఈ పథకం అమలుతో ఆగస్ట్ 15 నుంచి రాష్ట్రంలోని 74 శాతం బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీలో 11,449 బస్సులు ఉన్నాయి. వీటిలో పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయనున్నారు. మొత్తం బస్సులలో వీటి వాటా 8,548 (74 శాతం) అని అధికారులు చెప్తున్నారు వీటితో పాటుగా విద్యార్థుల కోసం నడుపుతున్న బస్సులు, డిపోలలో స్పేర్ కింద ఉన్న బస్సులను కూడా ఉచిత బస్సు పథకం కోసం నడపనున్నారు. గుర్తింపు కార్డులు తప్పనిసరి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి అని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. దీని ప్రకారం ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు వంటి వాటితో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చు. ఈ పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వీలుంది. ఇందులో భాగంగా మహిళలకు జీరో ఫేర్ టికెట్లు జారీ చేస్తారు. ఈ జీరో ఫేర్ టికెట్లలో ప్రయాణానికి సంబంధించిన వివరాలు, పథకం అమలుతో ఎంత డబ్బులు ఆదా అయ్యాయనే వివరాలు ఉంటాయి. వయసుతో సంబంధం లేకుండా మహిళలు అందరికీ ఉచిత బస్సు పథకం వర్తిస్తుంది.

## కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

అమరావతి: కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷-డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు.

## అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు జమ..

ఏపీ: ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభమైంది. అయితే రైతులు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆధార్ నంబర్ ద్వారా అకౌంట్‌లలో డబ్బులు పడ్డాయో లేదో స్టేటస్ తెలుసుకోవచ్చు. ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సహాయం అందుతుంది. రైతులు స్టేటస్ ఎలా చెక్ చేసుకోవాలి అంటే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా.. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ పథకానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు "అన్నదాత సుఖీభవ" పథకం కింద ఏడాదికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందుతుంది. మొదటి విడతగా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు అందిస్తున్నాయి. లబ్ధిదారుల జాబితాలో పేరు లేని రైతులు 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. చాలామందికి ఆధార్, వెబ్‌ల్యాండ్ సహా పలు సమస్యలతో ఇబ్బందిపడు తున్నారు. వెంటనే ఆ



సమస్యల్ని పరిష్కరించాలని అధికారుల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిం చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామన్నారు. అధికారులు కూడా రైతుల సమస్యల్ని పరిష్కరించే పనిలో ఉన్నారు.. డబ్బులు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మరో అవకాశం ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభ పథకానికి సంబంధించిన డబ్బులు వచ్చాయో రాలేదో తెలుసుకోవడానికి స్టేటస్ చెక్ చేసుకునే ఆప్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని కోసం రైతులు ప్రభుత్వ వెబ్‌సైట్ https://annadathasukhibhava.ap.gov.inలోకి వెళ్లి.. చెక్ స్టేటస్ ఆప్షన్ క్లిక్ చేయాలి. రైతు తన ఆధార్ నంబర్ నమోదు చేసి.. పక్కనే ఉండా కాప్చాను ఎంటర్ చేసి సెర్చ్ ఆప్షన్ క్లిక్ చేస్తే అర్హుల వివరాలు కనిపిస్తాయి. అంతేకాదు ఆ రైతు ఈకేవైసీ చేసుకోవాల్సిన అవసరం ఉందో, లేదో కూడా తెలుస్తుంది అంటున్నారు. ఒకవేళ అనర్హులుగా తేలితే రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు మరోసారి అవకాశం కల్పిస్తుంది అంటున్నారు. వ్యవసాయ శాఖ వెబ్‌ల్యాండ్ ద్వారా అర్హుల జాబితాను తయారు చేసింది. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా కుటుంబం యూనిట్‌గా అర్హులను గుర్తించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా ఏటా రూ.20 వేల చొప్పున సాయం అందిస్తోంది. ఈ రూ.20వేలల్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేలు ఇస్తుంది. ఈ రూ.20వేలను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. అర్హత ఉంటే చాలు ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తారు

## ప్రభుత్వ టీచర్లకు అద్భుత అవకాశం..

**రూ.20వేలు, ప్రశంసా పత్రం, పతకం ఇస్తారు.. దరఖాస్తు చేస్కోండి**

ఏపీ: ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా టీచర్లకు అద్భుతమైన అవకాశం కల్పించింది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు సంబంధించి దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. ఈ మేరకు శుక్రవారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 8 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. టీచర్ల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ నెలాఖరుకు జాబితాను సిద్ధం చేసి వచ్చే నెలలో అవార్డుల్ని అందజేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు దరఖాస్తులు శుక్రవారం నుంచి ఈ నెల 8 వరకు స్వీకరిస్తారు. డివిజన్ స్థాయిలో పరిశీలన చేసి, ఒక్కో కేటగిరీకి ముగ్గురిని ఎంపిక చేస్తారు. టీచర్ల తుది జాబితాను రాష్ట్ర స్థాయి కమిటీ ఖరారు చేస్తుంది. ఎంపికైన వారికి రూ.20 వేల నగదు, ప్రశంస పత్రం, పతకం అందిస్తారు. ఒక్కో కేటగిరీకి ముగ్గురు చొప్పున డివిజన్ స్థాయిలో ఈ నెల 11న పరిశీలించి ఎంపిక చేస్తారు. అనంతరం ఆ జాబితాను జిల్లా విద్యాధికారికి ఈ నెల 12న అందిస్తారు. ఈ నెల 14న జిల్లా స్థాయి కమిటీలో ఒక్కో కేటగిరీకి ఒకరు చొప్పున తుది జాబితాను రూపొందిస్తారు. ఆ తర్వాత ఈ నెల 16న ఈ జాబితాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి పంపిస్తారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఈ నెల 21 నుంచి 23 వరకు ఇంటర్వ్యూలు నిర్వహి స్తారు. ఈ నెల 35న తుది జాబితాను ఖరారు చేస్తారు. ఈ మేరకు ఎంపికైన ఉపాధ్యాయులకు సెప్టెంబరు 5న రూ.20వేల నగదుతో పాటుగా ప్రశంసా పత్రం, పతకం అందజేస్తారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ జిల్లా స్థాయిలో 30 మంది, మండల స్థాయిలో 10 మందికి మించకుండా అవార్డులకు ఎంపిక చేయాలని ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ పని తీరు కనబరిచిన టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందజేస్తారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 16 మంది చొప్పున ఎంపిక చేసి.. ఆ జాబితాను జిల్లాకు పంపిస్తారు. అక్కడ పరిశీలన తర్వాత మళ్లీ రాష్ట్ర స్థాయికి పంపిస్తారు. చివరిగా ఇంటర్వ్యూలు నిర్వహించిన తర్వాత 104 మందిని ఎంపిక చేస్తారు. ఈ అవార్డుకు దరఖాస్తు చేయకపోయినా ఉత్తమ టీచర్ తరఫున ఎవరైనా ఐదుగురు టీచర్లు సిఫార్సు చేసేందుకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం కోరింది.



**ఎంపికైన వారికి రూ.20 వేల నగదు, ప్రశంస పత్రం, పతకం అందిస్తారు. ఒక్కో కేటగిరీకి ముగ్గురు చొప్పున డివిజన్ స్థాయిలో ఈ నెల 11న పరిశీలించి ఎంపిక చేస్తారు. అనంతరం ఆ జాబితాను జిల్లా విద్యాధికారికి ఈ నెల 12న అందిస్తారు. ఈ నెల 14న జిల్లా స్థాయి కమిటీలో ఒక్కో కేటగి రీకి ఒకరు చొప్పున తుది జాబితాను రూపొంది స్తారు. ఆ తర్వాత ఈ నెల 16న ఈ జాబితాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి పంపిస్తారు.**

## కార్డు లేకపోయినా ఆరోగ్యశ్రీ కింద వైద్యం..

ఏపీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ (ఆరోగ్యశ్రీ)కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆసుపత్రుల ద్వారా 3,257 రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. పేదలు, మధ్య తరగతివారు, ఇలా కార్డులున్న ప్రతి ఒక్కరు సేవలు పొందుతున్నారు. అయితే ఒకవేళ కార్డు లేకపోతే.. వాళ్లకు ముఖ్యమంత్రి కార్యాలయం అనుమతితో వైద్యం అందుతుంది. ఒకవేళ ఆరోగ్యశ్రీ కార్డు లేని వాళ్లు ఎవరైనా జబ్బు పడితే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి వెళ్లాలి. అక్కడ ఆరోగ్యమిత్ర అనే వ్యక్తిని కలవాలి.. వారు జిల్లా సమన్వయకర్త కార్యాలయానికి సమాచారం ఇస్తారు. అర్హతలను చూసి, నుంచి అనుమతి తీసుకుంటారు. ఆ తర్వాత వైద్య సేవలు అందుతాయి.. ప్రతిరోజు జిల్లాలో 20 నుంచి 30 మందికి ఇలా అనుమతులు ఇస్తున్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు ఉన్న కుటుంబాలకు రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందుతుంది. వినికిడి, మాటలు రాని సమస్యలతో పుట్టిన పిల్లలకు రూ. 12 లక్షల వరకు ఖర్చు చేయొచ్చు. క్యాన్సర్ రోగులకు ఎంత ఖర్చయినా ఉచితంగా వైద్యం అందిస్తారు. %జునూ% లో రూ. 1000 దాటితే 836 రకాల జబ్బులకు, ఆరోగ్యశ్రీలో 3,257 రోగాలకు ఉచితంగా వైద్యం లభిస్తుంది. సంవత్సరానికి రూ. 5 లక్షలు లేదా అంతకంటే తక్కువ ఆదాయం ఉన్నవారు ఈ పథకాలకు అర్హులు.

ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరమైన పథకం. దీని ద్వారా పేద ప్రజలకు మంచి వైద్యం అందుతుంది. పుట్టుకతో వచ్చే చెవుడు, మూగ సమస్యలకు కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది. క్యాన్సర్ వ్యాధికి కూడా ఉచితంగా అది కూడా అపరిమితంగా వైద్యం అందిస్తున్నారు. ఈ కార్డు ఉంటే చాలా వరకు వైద్య ఖర్చుల గురించి భయపడాల్సిన అవసరం లేదు. 'రూ.వెయ్యి దాటితే ఈహెచ్ఎస్‌లో 836, ఆరోగ్యశ్రీలో 3,257 రోగాలకు ఉచిత వైద్యం వర్తిస్తుంది. 12 ఎకరాల లోపు మాగాణి భూమి, 35 ఎకరాల లోపు మెట్ట భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. మాగాణి, మెట్ట కలిపి 35 ఎకరాల లోపు ఉన్నా కూడా అర్హులే. శాశ్వత ఉద్యోగులు, పెన్షనర్లు కాకుండా రూ.5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఇతర ఉద్యోగులు కూడా ఈ పథకంలో చేరవచ్చు. కుటుంబానికి ఒక కారు ఉన్నా సమస్య లేదు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో 3వేల చదరపు అడుగుల కంటే తక్కువ ఆస్తి పన్ను చెల్లించే వారు కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చు' అని అధికారులు తెలిపారు.

ట్రస్ట్ పరిధిలోని ఆసుపత్రుల్లో ఆరోగ్యమిత్రల వ్యవస్థ రోగులకు ఉచిత సేవలు అందిస్తుంది. ఆరోగ్యమిత్రలు ఉచితంగా సేవలు అందిస్తారు. డిశ్చార్జ్ అయ్యాక రవాణా ఛార్జీలు కూడా ఇస్తారు. రోగుల



నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడానికి ఐవీఆర్ఎస్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎక్కువ డబ్బులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయొచ్చు. డబ్బులు ఎక్కువగా తీసుకుంటే ఫిర్యాదు చేయడానికి 104, 14400 టోల్ ఫ్రీ నంబర్లు ఉన్నాయి. అలాగే ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు ఉన్నవాళ్లకి దేశంలో ఎక్కడైనా.. ఒప్పందం ఉన్న ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవచ్చు.

## ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగక్కర్లేదు..

ఏపీ: ప్రభుత్వం ఆస్తి పన్ను చెల్లింపు ప్రక్రియను సులభతరం చేస్తోంది. ఇకపై ఆన్‌లైన్‌లోనే డిమాండ్ నోటీసులు జారీ చేస్తారు. నగదు రహితంగా పన్నులు చెల్లించేందుకు అవకాశం కల్పిస్తారు. అలాగే ఆన్‌లైన్, వాట్సాప్ ద్వారా పన్నులు కట్టే వెసులుబాటు కల్పిస్తున్నారు. పన్నుల విధానంలో పారదర్శకత పెంచడానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో రికార్డులను అప్‌లోడ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ఆస్తి పన్ను చెల్లింపు ప్రక్రియలో మార్పులు చేస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆన్‌లైన్‌లోనే ఆస్తి పన్ను డిమాండ్ నోటీసులు జారీ చేస్తారు. నగదు రహితంగా పన్ను వసూళ్లు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఆన్‌లైన్, వాట్సాప్ ద్వారా పన్నులు కట్టే వెసులుబాటు కల్పిస్తున్నారు. పన్నుల విధానంలో పారదర్శకత పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో పంచాయతీ రికార్డుల్లో ఉన్న ఇళ్లు, భవనాలు, షాపుల వివరాలను అప్‌లోడ్ చేశారు. ఈ వివరాలను మళ్ళీ సరి చూసే ప్రక్రియ కూడా పూర్తయింది. త్వరలోనే ప్రజలకు కొత్త విధానం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని పంచాయతీల్లో ఆస్తి పన్ను వసూళ్లను మెరుగుపరచడానికి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఆస్తి పన్నుకు సంబంధించి గతేడాది రూ.650 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ.750 కోట్లకు పైగా వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పన్ను వసూళ్లు సరిగా లేవు.. ప్రజల నుంచి ఎంత వసూలు చేశారో, పంచాయతీ బ్యాంకు ఖాతాలో ఎంత జమ చేశారో కూడా కార్యాలయాల్లో సరైన లెక్కల్లేవు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది.

అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పేరుతో పోర్టల్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలోని ఐటీ విభాగం ఇళ్లు, భవనాలు, ఇతర ఆస్తుల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసింది. దీని ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించవచ్చు. పంచాయతీల ఆదాయంలో ఆస్తి పన్ను చాలా ముఖ్యమని చెప్పాలి. ఆ దిశగా ప్రభుత్వం పన్నుల విషయంలో అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే భవనాల నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే విధానాన్ని సులభతరం చేసింది. తాజాగా పన్ను చెల్లింపుల్ని కూడా మరింత సులభతరం చేసే దిశగా అడుగులు వేస్తోంది. త్వరలోనే ఈ పన్నుల చెల్లింపు కొత్త విధానానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుస్తాయి.

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మలయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం




ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.



# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!





# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని–అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## అందుకే వరుస సినిమాలు చేయులేదు..

అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్..: సినిమా ఇండస్ట్రీలో వరుస అవకాశాలు రావడం అనేది అంత సులభం కాదు.. కొంతమందికి అదృష్టం వరించి వరుస అవకాశాలు వస్తే.. మరికొంతమంది ఎంత ప్రయత్నం చేసినా అవకాశాలు రాక ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇంకొంతమంది కమర్షియల్ సినిమాలలో నటించడం ఇష్టం లేక కథకు ప్రాధాన్యతనిస్తూ.. సెలెక్టెడ్ గా పాత్రలు ఎంచుకుంటూ అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తూ ఉంటారు. అయితే ఈ విషయాలు తెలియక సినీ ప్రేక్షకులు మాత్రం ఎందుకో వారికి అవకాశాలు రావడం లేదు అంటూ చెవులు కొరుక్కుంటున్న విషయం తెలిసిందే. ఔత్సాహిక ఫిలింమేకర్స్ చూడాల్సిన బయోపిక్ అలా కమర్షియల్ పాత్రలకు దూరంగా ఉంటూ.. కంటెంట్ ప్రాధాన్యత పాత్రలతో ఆకట్టుకోవాలని చూస్తున్న వారిలో నేను కూడా ఒకరు అంటోంది అను ఇమ్మాన్యుయేల్.. ఇన్ని రోజులు సరైన సక్సెస్ కోసం ఎదురుచూసిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ దుర్గా పాత్రలో అద్భుతంగా నటించి ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా చూసిన తర్వాత టాక్సిక్ రిలేషన్స్ ఉన్న ఈ జనరేషన్లో ఇలాంటి ఒక ఫ్రెండ్ ఖచ్చితంగా ఉండాలి అని అటు అభిమానులు కూడా కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. అంతలా ప్రతి ఒక్కరికి ఈ పాత్ర కనెక్ట్ అయిపోయింది. ఈ పాత్రతో అందరిని ఆకట్టుకుంది అను ఇమ్మానుయేల్. ఇదిలా ఉండగా ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కోసం హైదరాబాద్ వచ్చిన ఈమె ఇంటర్వ్యూలో పాల్గొని.. ఇన్ని రోజులు ఎందుకు సినిమాలకు దూరంగా ఉంది అనే విషయంపై ప్రస్తావిస్తూ.. "ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక, దీక్షిత్ జంటగా నటించారు. స్త్రీ దృక్కోణం నుండి ఈ కథ వెలువడింది. అమ్మాయిల గురించి మంచిగా చెప్పే సినిమా ఇది. దీనిని వాస్తవంగా వినిపించేలా నేనే డబ్బింగ్ కూడా చెప్పాను. ముఖ్యంగా థియేటర్లలో ఈ సినిమా చూస్తున్నప్పుడు కొన్ని సన్నివేశాలకు అబ్బాయిలు కూడా చెప్పట్టు కొట్టడం గమనించిన నాకు ఇది చాలా బాగా కనెక్ట్ అయ్యింది.




# శివలో బాలనటి నేడు యూఎస్‌లో సెటిల్

ఆనాటి సన్నివేశాన్ని గుర్తు చేసిన ఆర్జీవీ శివ' సినిమాలోని సైకిల్ ఛేజ్ సీక్వెన్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. అందులో కనిపించిన బాల నటి సుష్మ ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫొటో పంచుకున్నారు. యూఎస్‌లో ఏఐ, కాగ్నిటివ్ సైన్స్‌లో రీసెర్చ్ చేస్తుందని తెలిపారు. సుష్మ.. నువ్వు సాహసోపేతమైన సన్నివేశాల్లో నటించావ్. ఆ రిస్కీ షాట్‌తో నువ్వు ఎంతగా భయపడ్డావో ఓ దర్శకుడిగా అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. అంగీకరించు అని ఆమెకు విజ్ఞప్తి చేశారు. హీరో అన్నయ్య కూతురిగా నటించింది సుష్మ. ఆ చిన్నారిని కథానాయకుడు ఆస్పత్రికి తీసుకెళుతుండగా విలన్ల గ్యాంగ్ వెంబడిస్తుంది. ఆ ఛేజ్ సీక్వెన్స్‌ను ఎలాంటి డూప్ లేకుండా షూట్ చేసినట్టు నాగార్జున ఇటీవల తెలిపారు. ఆయన హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన ఈ హిట్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈతరం ప్రేక్షకులను అలరించేందుకు ఈనెల 14న మరోసారి బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుష్మపై పోస్టు పెట్టారు.

# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు

భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.



# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్ నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,